


# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 26 జనవరి 2026 పేజీలు 11

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

## జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : ఓటు కేవలం రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాదని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టే ఒక పవిత్రమైన కర్తవ్యమని తె లంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉద్ఘాటించారు. జాతీయ ఓటర్ల దినో త్సవ వేడుకలు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లో ని ర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆ యన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం లో జాతీ య ఓ టర్ల దినోత్సవం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. నిష్పక్ష పాతమైన పారద ర్శకమైన ఎన్నికల నిర్వహణ కోసం అందరూ ముందుకు రావాలని పిలుపు ని చ్చారు. యువతకు కొత్త ఓటర్లలో అవగాహన కల్పిస్తున్న రాష్ట్ర ఎన్నికల కమి ష న్ ప్రయత్నాలను ఆయన అభినందించారు. అనంతరం ఎన్నికలను సమర్థవం తంగా నిర్వహించడంలో విశేష ప్రతిభ కనబరిచిన ఉత్తమ ఎన్నికల అ ధికారు లు, వాలంటీర్లను గవర్నర్ సన్మానించారు. కార్యక్ర మంలో రాష్ట్ర ఎన్నికల కమిష న్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, పౌర సమాజ సభ్యులు పాల్గొన్నారు..

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

## ఎల్బీనగర్ సమగ్రాభివృద్ధే ధ్యేయం

### కాలనీల వాసుల మాట – ముచ్చట కార్యక్రమంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నానని, చేస్తానని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్రెడ్డి అన్నారు. నిరంతరం ప్రజల మధ్యల ఉంటు సమస్యల పరిష్కారం కోసం పని చేయడం ప్రజా ప్రతినిదుల లక్ష్యమన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు వనస్థలిపురం ఫేస్ –4 కమ్యూనిటీ హాల్లో మాట ముచ్చట కార్యక్రమం ఏర్పాటు చేసి కాలనీల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీల ప్రతినిధులు కాలనీల అభివృద్ధికోసం ఎమ్మెల్యే చేసిన కృషిని గుర్తు చేస్తు కృతజ్జితలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ లగ్గోని శ్రీధ ర్గౌడ్, కొలిశెట్టి సంజయ్కుమార్, పి.వి నరసింహారావు, మధుగౌడ్, గడల రాజు, కిషోర్కుమార్, వనస్థలిపురం ఫేస్ – 4 అధ్యక్షులు రవీందర్రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. శ్రీధర్రావు, ప్రశాంత్నగర్ కాలనీ కార్యదర్శి కరుణాకర్రెడ్డి, వనస్థలిపురం ప్రతినిధి సింగిరెడ్డి సుధాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల అభివృద్ధికి కృషి

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



అల్లాపూర్, మేజర్న్యూస్ : తెలంగాణ మూవీ, టీవీ, డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తానని జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. ఆదివారం మోతినగర్ కమ్యూనిటీహాల్లో తెలంగాణ మూవీ, టీవీ, డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ కళాకారుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నవీన్ యాదవ్, రహత్నగర్ కార్పొరేటర్ సిఎన్రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యూనియన్ కళాకారుల అభివృద్ధి కోసం వారికున్న ఇబ్బందులను తొందరలోనే పరిష్కరిస్తానని అన్నారు. యూనియన్కు అన్ని విధాలుగా అండగా ఉంటానని, భవన నిర్మాణానికి తన సొంత విరాళాన్ని ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రహమత్నగర్ కార్పొరేటర్ సిఎన్రెడ్డి మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి, సొంత స్థలం కోసం కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఈ విషయంపై సర్వేకూడా చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజశేఖర్, జనరల్ సెక్రటరీ నూకరాజు, ఆల్కమిటీ చైర్మన్ నందూరి రాము, ఎన్ఆర్ఎస్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రాథోడ్, ఆర్గనైజ్ సెక్రటరీ కేపీ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రామ్మోహన్ మరియు ఈసీ కమిటీ సభ్యులు హాజరవడం జరిగింది.

## చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే

# మంచి భవిష్యత్ ఉంటుంది

### ఎమ్మెల్యే కెపి వివేకానంద్



దుండిగల్ మేజర్ న్యూస్ : క్రీడల ద్వారా క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలు అలవడుతాయనీ, చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం దుండిగల్ సర్కిల్ దుండిగల్ లో నిర్వహించిన దుండిగల్ ప్రీమియర్ లీగ్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపి దృఢంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కొల్తూరు మల్లేష్, పాక్స్ ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు కమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, ధారా మహేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం
26 జనవరి 2026

# శ్రీ పురం కాలనీలో హ్యాపీ హార్ట్స్ చిల్డ్రన్స్ ఆసుపత్రి ప్రారంభం

## ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి, కార్పోరేటర్ లచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ లక్ష్మి ప్రసన్న





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురంకాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ హార్ట్స్ చిల్డ్రన్స్ ఆసుపత్రిని స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిలు వేరు వేరుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ పిడియాట్రిక్స్ వైద్యులు రాహుల్ సామల, డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ చిన్నపిల్లలకు సంబందించిన అన్ని రకాల వైద్య సేవలు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసుపత్రిలో పిడియాట్రిక్స్, న్యూ బోర్న్ కేర్, వాక్సినేషన్, గ్రోత్ డెవలప్‌మెంట్ మానిటరింగ్, న్యూట్రిషన్, ఫీడింగ్ గౌడెన్స్ సేవలు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఓ. పి సేవలతో పాటు అన్ని రకాల ఎమర్జెన్సీ సేవలు అందించి నాణ్యమైన వైద్య సేవలను శివారు కాలనీల వాసులకు అందించాలనే లక్ష్మంతో హ్యాపీ హార్ట్స్ చిల్డ్రన్స్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ముఖ్య అతిధి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోగ్య పరిరక్షణ చూసుకోవాల్సిన అవసరం ఉందని, నిత్యం మన శరీర పరీక్షలు చేయించుకుంటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. శివార కాలనీల వాసులకు మంచి వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో ప్రముఖ వైద్యులు రాహుల్ సామల, డాక్టర్ హిమబిందులు ఆసుపత్రిని ఏర్పాటుచేయడం అభినందనీయమని, నామ మాత్రపు ఫీజులతో పేదలకు మంచి వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సూచించారు. ఈ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యమంలో మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్న, సామల సహదేవ్, మార్గం రాజేష్, లక్ష్మ న్‌గౌడ్, శ్రీ పురం కాలనీ అధ్యక్షులు ముత్యంరావు, బిఆర్ఎస్ నాయకులు మాధవరం నర్సింహ్మరావు, మనోజ్ కుమార్‌గుప్తా తదితరలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకుందాం - ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వాములం అవుదాం

## వనస్థలిపురం ఈస్టర్ణ్ కాలనీల జెఎసి జాయింట్ సెక్రటరీ దీపావళి శ్రీకాంత్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వనస్థలిపుపురం తూర్పు కాలనీల జె.ఎ.సి జాయింట్ సెక్రటరీ దీపావళి శ్రీ కాంత్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని హై కోర్ట్ కాలనీలో దీపావళి శ్రీ కాంత్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం జరిగింది. డివిజన్ పరిధిలోని భూలక్ష్మీనగర్ కాలనీ, వనస్థలిపురం రైతు బజార్, హుడా సాయినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంతాలలో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని, తద్వారా ప్రజా సంక్షేమం కోసం పని చేసేసేవకులను ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోవాలని ఈ సందర్భంగా దీపావళి శ్రీ కాంత్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవడం ద్వారా సమాజ హితం కోరే నిజాయితీ పరులను చట్టసభలకు ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు.

# శ్రీ రామ్ నగర్ కాలనీలో మన ఇంటి బిర్యాని సెంటర్ ప్రారంభం

## నాణ్యత, నమ్మకం, పౌష్టికాహారం మన ఇంటి బిర్యానీ సొంతం : నిర్వాహకులు కొయ్యల కొండ రవి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి శ్రీ రామ్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మన ఇంటి బిర్యాని ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమనికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమర్ ముఖ్య అతిధిగా హాజరై నిరుద్యోగ యువత స్వయం ఉపాధితో ఎదగాలన్న సంకల్పంతో స్వయం ఉపాధిని ఏర్పాటుచేసుకోవడం అభినందనీయమని, బిఎన్‌రెడ్డినగర్, వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులకు శుచి, శుభ్రతతో కూడిన నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేయాలన్న సంకల్పంతో నిర్వాహకులు కొయ్యలకొండ రవి మన ఇంటి బిర్యానీ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. నిర్వాహకులు కొయ్యలకొండ రవి మాట్లాడుతూ మన ఇంటిలో చేసుకునే విధంగా నాణ్యమైన దినుసులను వాడుతు శుచి, శుభ్రత పాటిస్తు కాలనీల వాసులకు రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందించాలన్న సంకల్పంతో మన ఇంటి బిర్యానీ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. తమ సెంటర్‌లో కుండ బిర్యానీ, పోలాన్స్, చైనీస్ అండ కర్రీస్, చికెన్, మటన్, ఫిష్ నాన్ వెజ్ ఐటమ్స్ వినియోగదారులకు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం డర్ డెలివరీ సౌకర్యం ఏర్పాటు ఉందన్నారు. జొమాటో, స్విగ్గి సర్వీసులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యలకొండ రవి, రమణగల్ల వెంకటేష్, రమణగల్ల కమల్‌కుమార్, గోరకంటి వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వైదేహినగర్‌లోని లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్‌లో ఘనంగా టెన్త్ విద్యార్థుల ఫేర్ వెల్ వేడుక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం వైదేహినగర్‌లోని లిటిల్ ఫ్లవర్ గ్రామ్ స్కూల్‌లో పదవ తరగతి విధ్యార్ధుల ఫేర్ వెల్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఛీఫ్ గెస్ట్‌గా హాజరైన మోటివేషనల్ స్పీకర్ శ శాంక్ పాలోజు విధ్యార్ధులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో పరీక్షలు కేవలం మార్కుల కోసమే కాదు, మన సహనం, ధైర్యం, విలువలను పరీక్షించడానికి కూడా ఉంటాయన్నారు. పాఠశాల విద్యకు గుడ్‌బై చెబుతున్న నేటి విధ్యార్ధులు రేపటి జీవితానికి హాయ్ చెప్పడానకి సిద్దమవుతున్నారన్నారంటు విద్యార్ధుల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపారు. తల్లిదండ్రుల త్యాగాలు, ఉపాధ్యాయుల పాత్ర, ఆశ, క్రమశిక్షణ ప్రాముఖ్యతపై ఆయన చేసిన ప్రసంగం విధ్యార్ధులను భావోద్వేగానికి గురించేసింది. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విధ్యార్ధులు పాల్గొని ఫేర్ వెల్ వేడుకను విజయవంతంగా నిర్వహించారు. విధ్యార్ధుల సాంస్కృతిక కార్యక్రమాలు, జ్ఞాపకాలు, అనుభూతులు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# తెలంగాణ విప్లవ యోధులు పుస్తకావిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'తెలంగాణ విప్లవ యోధులు' పుస్తకావిష్కరణ సభ రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ విప్లవ యోధుల జీవిత విశేషాలను భవిష్యత్ తరాలకు తెలియజేయలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అకాడమీ తొలి అధ్యక్షులు డా. నందిని సిధారెడ్డి, తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రధాన కార్యదర్శి డా. నామోజు బాలా చారి , తెలంగాణ రాష్ట్ర తొలి బిసి కమీషనర్ బిఎస్ రాములు, కవి, విమర్శకులు డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి , సాహిత్య పరిశోధకులు, డా. సంగిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ సినీ చరిత్ర పరిశోధకులు హెచ్ రమేష్ బాబు, తెలంగాణ నాటక చరిత్ర పరిశోధకులు జే విజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

# దివ్యాంగులకు కృష్ణ గోపాల్ సేవా సమితి అల్పాహారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం కృష్ణ గోపాల్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో చెవిటి, మూగ పిల్లలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కృష్ణ గోపాల్ సేవా సమితి నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం దివ్యాంగులకు అల్పాహారం పంపిణీ చేశామని సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుఆర్ అగర్వాల్, సభ్యులు సిద్దార్ద్ పొల్చం, సునీల్ ధారాడే, సతీష్ క్కా, దోమలపల్లి సునీల్ పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

## గర్నెపూడి రాధాకృష్ణ మూర్తి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని గర్నెపూడి రాధాకృష్ణ మూర్తి అన్నారు. ఆదివారం వారణాశి అసోసియేట్స్ అధినేత రమా వివేకానంద సౌజన్యంతో స్థానిక క్రేయాన్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త గర్నెపూడి రాధాకృష్ణ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలను చేస్తున్న శ్రీ కామాక్షి బ్రాహ్మణ సంఘం వారిని అభినందించారు. ఈ శిబిరంలో దంత వైద్యులు, కంటి వైద్యులు, ప్రముఖ ఛాతీ నిపుణులు, డా. చైతన్య కప్పగంతు, అలాగే కంటి పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలను శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్, నిజాంపేట్ వారు రక్త, మధుమేహం, రక్తపోటు పరీక్షలను దవా ఇండియా జనరిక్ ఫార్మసీ వారు నిర్వహించారు. సూర్య హోమియో క్లినిక్ హోమియో వైద్యులు డా.సత్యవతి, డా.ఎస్. సాయి కృష్ణ, డా.ఎస్.వి.ఎస్.ఎస్. వాణి దీర్ఘ వ్యాధులు, స్త్రీ సంబంధ వ్యాధులకు ఉచిత పరీక్షలు, సలహాలు అందించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి డా. పోడూరి శ్రీనివాసరావు, సంఘ ప్రతినిధులు రామవరపు సుధాకర్, మాణిక్యాలరావు, కులకర్ణి రాఘవరావు, మహిళా విభాగం కార్యదర్శి మారేపల్లి భువనేశ్వరి, జయశ్రీ, పార్వతి పారుపూడి, కళ్యాణి, వెంకటరమణి తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 300 మంది ఈ సేవలను వినియోగించుకున్నారు.

# నోపా క్యాలెండర్ ఆవిష్కరణ



## లకిడికాపూల్ డౌన్ టౌన్ మాల్ మీడియా సెంటర్‌లో ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్ న్యూస్: నోపా చేస్తున్న సేవలను భారతరత్న జననాయక్ కర్పూరీ ఠాకూర్ ని ఆదర్శంగా తీసుకొని నోవా చేస్తున్న సేవలను బీసీ సమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. నోపా చేస్తున్న సేవలను భారతరత్న జననాయక్ కర్పూరీ ఠాకూర్ ని ఆదర్శంగా తీసుకొని నోవా చేస్తున్న సేవలను కొనియాడారు. భారతదేశంలో అణగారిన వర్గాలు ఆరాధ్య దైవం కర్పూరీ ఠాకూర్ బాటలో పీడిత కులాలు పయనించి రాజ్యాధికారం వైపు కొనసాగాలని సూర్యరావు అన్నారు. కర్పూరీ ఠాకూర్ జయంతి ఇతర కార్యక్రమాలు కాకుండా సమాజంలోని అన్ని వర్గాలను కలిపే బాధ్యత నోపా(నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్) తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ కర్పూరీ ఠాకూర్ స్పూర్తితోనే ఈనాడు అనేక కార్యక్రమాన్ని నోపా ద్వారా చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణ కులంలో విద్యా ఉద్యోగ రంగాల్లో ప్రవేశానికి నోపా అండగా ఉంటుందని పేద పిల్లల విద్యకు ఎంతగానో ఉపయోగపడుతుందనీ ఇప్పటివరకు దాదాపు అనేకమంది పేద విద్యార్థులకు ఆర్థికపరమైనటువంటి సహాయాన్ని చేయడం కాకుండా వారికి సలహా సూచనలు ఇచ్చి జీవితంలో స్థిరపడడానికి ఎన్నో కార్యక్రమాన్ని నోవా నిర్వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్పూరి ఠాకూర్ ఫౌండేషన్ చైర్మన్ సూర్యనారాయణ మాట్లాడుతూ కర్పూరీ ఠాకూర్ కేవలం ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని సమాజంలోని సమస్త కులాలకు ఆయనే ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన స్పూర్తితో రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మోదల శ్రీనివాస్ సాగర్, కోశాధికారి జంపాల యాకయ్య, గౌరవ సలహాదారులు ప్రభుత్వ విశ్రాంత సింగరేణి ఉద్యోగస్తులు ఎర్నాగీ రామ్మూర్తి, నోపా సభ్యులు మోడీ టయోటా బిజినెస్ ఫైనాన్స్ మేనేజర్ తక్కెళ్ళపల్లి విజయ్, నోపా మీడియా ఇంచార్జ్ జంపాల సత్య ,వై సుమంత్ ప్రభుత్వ విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు మందాడి రామచంద్ర, ఎం సుదర్శన్, మల్లేశ్వర్ మహిళా సభ్యులు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల అన్నం తినలేము ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పురుగుల అన్నం, నీళ్ల చారు, తినలేమంటూ కింగ్ కోఠి ప్రాంతంలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థినులు ఆదివారం హాస్టల్ ముందు రోడ్డుపై నిరసనకు దిగారు. హాస్టల్లో తాగునీరు, సరైన వసతులు లేక గత మూడేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. డిగ్రీ, పీజీ, డిప్లమో చదివే విద్యార్థులు దాదాపు 200 మంది ఉంటున్నామన్నారు. హాస్టల్ సరిపోక సరైన బెడ్లు లేక అవస్థలు పడుతున్నట్లు వివరించారు. ఈ విషయమై ఎన్నిసార్లు హాస్టల్ వార్డెన్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ లకు మొరపెట్టుకున్న తమ బాధలు వినడం లేదని వారు ఆవేదన చెందారు. గడిచిన శనివారం అన్నంలో బొద్దింక రావడంతో ఆ రోజంతా అన్నం తినలేదని తెలిపారు. ఉదయం వండిన అన్నమే రెండు పూటలా వడ్డిస్తున్నారని అన్నారు. దీంతో చాలామంది విద్యార్థులు హాస్టల్లో అన్నం తినడం పనిచేసే రోడ్లమీద సైకిల్ బండ్లపై దొరికే ఫాస్ట్ ఫుడ్ లాంటి ఆహారం తిని కాలేజీకి వెళ్తున్నామని అన్నారు. ఆదివారం ఉదయం అల్పాహారంగా వండిన ఇడ్లీలలో పురుగులు రావడంతో ఆగ్రహించిన విద్యార్థులు హాస్టల్ ముందుగల రోడ్డుపై నిరసనకు దిగారు. ఈ విషయం తెలిసిన స్థానిక బిజెపి నాయకులు, ఏబీవీపీ, బిఎస్ఎఫ్, కుల సంఘాల నేతలు విద్యార్థులకు మద్దతుగా అక్కడికి చేరారు. దీంతో ఆ ప్రాంతంలో వాహన రాకపోకలకు ఇబ్బంది జరిగి గందరగోళంగా తయారైంది. ఈ విషయం తెలిసిన డిస్టిక్ డైరెక్టర్ (డీడీ) ప్రవీణ్, ఏ ఎస్ డబ్ల్యూ ఓ ( అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్) సత్యనారాయణ, హాస్టల్ వార్డెన్ సమీరా లు హాస్టల్ వద్దకు చేరుకున్నారు. వార్డెన్ ను చూసిన విద్యార్థినులు ఆగ్రహానికి గురై వార్డెన్ ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు. ఆమె కారణంగానే హాస్టల్ వాతావరణం గందరగోళంగా తయారైందని ఆగ్రహించారు. ఈ సమయంలో ఖైరతాబాద్ నియోజకవర్గ బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అక్కడకు చేరుకొని విద్యార్థినీలతో మాట్లాడారు. ఈ సమయంలో డిస్టిక్ డైరెక్టర్, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లను విద్యార్థినీల తరపున ప్రశ్నలతో నిలదీశారు. విద్యార్థుల డిమాండ్ల మేరకు భోజనం, మౌలిక వసతులు వెంటనే కల్పించాలని ఆజ్ఞాపించారు. విద్యార్థులకు అక్కరలేని వార్డెన్ సైతం ఇక్కడ విధులు నిర్వహించొద్దని గట్టిగా చెప్పారు. దీంతో డిస్టిక్ డైరెక్టర్ ప్రవీణ్ వార్డెన్ ను ట్రాన్ఫర్ చేస్తానని, రెండు రోజుల్లో విద్యార్థుల కోరిక మేరకు మౌలిక సౌకర్యాలు, మెరుగైన భోజనం అందజేస్తానని హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన విద్యార్థులు తమ ఆందోళనను విరమించి ప్రభుత్వ అధికారులకు సర్దుబాటు ఏర్పాట్లకు అవకాశం కల్పించారు. మళ్లీ సమస్యలు హాస్టల్లో పునరావృతమైతే తమ నిరసన మరో రూపంలో తీవ్రంగా చేస్తామని ఈ సందర్భంగా విద్యార్థినిలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు, వివిధ సంఘాల విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మియాపూర్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

### విద్యార్థులకు శానిటైజర్ కిట్ల పంపిణీ




మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల, మక్త మహబూబ్ పేట్ పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సేవకులు, ప్రజా నాయకులు రామ ప్రభు విద్యార్థులకు శానిటైజర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ, “నేటి బాలికలే రేపటి మహిళలు. సృష్టికి జీవం పోసే మాతృమూర్తులు వారు. బాలికలను భూమి సహనంతో, ఆకాశంలో సగం అనే భావనతో పోల్చడం అతిశయోక్తి కాదు. బాలికలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుని శారీరకంగా, మానసికంగా బలంగా ఉండాలి. అన్ని రంగాల్లో రాణించాలి. మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదు అని నిరూపించాలి” అని అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, నిమ్మల రామకృష్ణ, చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, గిరి, గంగాధర్, భాగ్యమ్మ, జ్యోతి, లతా, స్వరూప, ఎడ్ల కల్పన తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాలల ప్రిన్సిపాల్ వసుంధర, శ్రీకాంత్, భాగ్య, రేఖ, రాజు యాదవ్, అట్టేపల్లి లక్ష్మీనారాయణ ట్రస్ట్ సభ్యులు మరియు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## వీకెండ్ స్పెషల్ డ్రంక్ డ్రైవ్ 296 మందు బాబులపై కేసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 231 మందిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. వీరిలో 231 ద్విచక్ర వాహనదారులు, 17 ఆటోలు, 47 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 259 మంది ఎం జీ/100 ఎం ఎల్ నుంచి 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య, 26 మంది 201 ఎం జీ/100 ఎం ఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 11 మంది 301 ఎం జీ/100 ఎం ఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపరచనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (19.01.202624.01.2026)లో మొత్తం 215 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 08 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 202 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## చిత్తారమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవి జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ చింతలను తీర్చే చిత్తారమ్మ తల్లి భక్తులందరి కరుణించి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాచకొండ బాల్ రాజ్, కమిటీ సభ్యులు నర్సింహ ల, శంకర్ రెడ్డి, వంశీ గౌడ్, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజన్ గౌడ్, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, గోవర్ధన్ రెడ్డి, దూలప్ప, చిన్నా చౌదరి, చంద్రశేఖర్ రెడ్డి, బాబీ చౌదరి, చెట్ల వెంకటేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, ప్రసాద్, నవీన్, శివా నాయక్, జునైద్, గౌస్, వాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీలో అధికారులకు గట్టి బుద్ధి

### దోమల నివారణకు డ్రోన్ సాంకేతికత వినియోగించిన ప్రజలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి విసిగిపోయిన ఆల్విన్ కాలనీ పరిధిలోని ఎల్లమ్మ చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు వినూత్న నిర్ణయంతో ముందుకు వచ్చారు. పెరుగుతున్న దోమల బెడదపై అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో, ప్రజలే స్వయంగా చర్యలు చేపట్టి డ్రోన్ సాంకేతికత ద్వారా దోమల నివారణ మందులను పిచికారీ చేశారు.
భవ్యస్ తులసి వనం, నవోదయ కాలనీ, మాధవి నగర్, జయనగర్, రామ్‌కీ విల్లాస్, శిల్పా బృందావనం కాలనీలకు చెందిన ప్రజలు ఐక్యంగా జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ)గా ఏర్పడి, సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గమనార్హం. ఎల్లమ్మ చెరువు పరిసరాల్లో నిలిచిపోయిన మురుగు నీరు, శుభ్రత లోపంతో దోమల ఉధృతి తీవ్రంగా మారిందని స్థానికులు తెలిపారు. పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో చివరకు ప్రజలే ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా సంబంధిత శాఖల అధికారులు స్పందించకపోవడం ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని కాలనీ వాసులు విమర్శించారు. ఇకపై అయినా అధికారులు సమస్యపై దృష్టి సారించి శాశ్వత పరిష్కారాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## ఆదివారం రోజున రథసప్తమి రావడం ఎంతో విశేషం

### సీనియర్ యోగా గురువు రవీందర్ రాజు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : సూర్య భగవానుడికి ఇష్టమైన ఆదివారం రోజున రథసప్తమి రావడం ఎంతో విశేషమని సీనియర్ యోగా గురువు రవీందర్ రాజు పేర్కొన్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని సుచిత్రాలోని టి ఎన్ ఆర్ నార్త్ సిటీ మాల్ ఆవరణలో శివోహం యోగ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది యోగాభ్యాసకులు పాల్గొని 108 సార్లు సూర్య నమస్కారాలు చేశారు. అనంతరం సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. సూర్య నమస్కారాల ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతతతో పాటు ఆధ్యాత్మిక శక్తి పెరుగుతుందని యోగా గురువులు వివరించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రావు, నవీన్, లక్ష్మణ్, రాజు, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీ, రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వాల్యూమేడ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, రాఘవేంద్ర రావు, పెద్దిరెడ్డి సుజాత, కోలన్ వీరేందర్ రెడ్డి పాల్గొని హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత హెల్త్ క్యాంపులో పలు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతున్న వాల్యూమేడ్ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్యూమేడ్ హాస్పిటల్ ఫౌండర్ వైద్యులు డా. సతీష్ కుమార్ కైలాసం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాచుపల్లి నవీన్ కుమార్, హెల్త్ క్యాంప్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, సురేష్, రవీందర్, వినయ్, కిరణ్, శ్రవణ్, నాయకులు ప్రదీప్ తల్లూరి, మేకల మధుసూదన్, సాంబశివరెడ్డి, బొబ్బ శ్రీనివాస్, దివాకర్ రెడ్డి, బల్ రెడ్డి, కురుమూర్తితో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## రమణీయంగా హర్షిత భరతనాట్యం అరంగేట్ర ప్రదర్శన

రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 25: శ్రీరామ నాటక నికేతన్ వ్యవస్థాపకురాలు , గురువు మంజులరామ స్వామి శిష్యురాలు కుమారి హర్షిత భరతనాట్యం అరంగేట్ర ప్రదర్శన శ్రీరామ నాటక నికేతన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ పాల్గొని పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ శోభారాజు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నృత్య విభాగం శాఖ అధిపతి డాక్టర్ అనురాధ జొన్నలగడ్డ, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమీ స్థాపకులుడాక్టర్ కొమండూరి రామచారి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హర్షిత తన ఐదేళ్ల వయస్సు నుంచే శ్రీరామ నాటక నికేతన్ వ్యవస్థాపకురాలు గురువు మంజుల రామస్వామి పర్యవేక్షణలో గత ఎనిమిదేళ్లుగా కఠినమైన భరత నాట్య సాధన ప్రారంభించి అనేక ప్రదర్శనలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. హర్షిత తన చిన్ను వయస్సులోనే కళల పట్ల ఆకర్షితులై భరతనాట్యంలో రాణించడం అభినందనీయమన్నారు. సికింద్రాబాద్?లోని ఇండస్ యూనివర్సల్ పబ్లిక్ స్కూల్'లో 8వ తరగతి చదువుతూ కళా రంగంలో రాణించడం విశేషమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని





ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హర్షిత ప్రదర్శించిన పుష్పాంజలి , గణేశ స్తుతి, అలరిప్పు, పద వర్ణం, హనుమాన్ చాలీసా, బ్రహ్మమొక్కటే, తిల్లాన తదితర అంశాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## బౌద్ధనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుడు ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్‌లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, డివిజన్ లో దీర్ఘకాలంగా పరిష్కారం కాని స్థానిక సమస్యలను ప్రత్యక్షంగా తెలసుకునే ఉద్దేశంతో ఈ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన తెలిపారు. డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రాథమిక సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని ఆదం సంతోష కుమార్ విమార్శించారు. రానున్న జీహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌లో ఉత్సాహం నింపుతూ, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, నిరసనగా ప్రజలకు పాంప్లెట్లు పంపిణీ చేశారు. ఈ పాదయాత్రలో డివిజన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, కల్పన, చలం, తిమ్మరాజు, ప్రేమ్ రజిత, గీతాంజలి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కుట్ర పూరిత ఆలోచనలను తిప్పికొట్టాలి : కాంగ్రెస్ నేతల నిరసన ర్యాలీ




చార్మినార్, మేజర్ న్యూస్: ఎంఎన్ఆర్ఈజీఏ లో కుట్రపూరితంగా బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులు చేర్పులని నిరసిస్తూ దేశ వ్యాప్తంగా చెప్పటిన నిరసనలలో భాగంగా ఆదివారంనాడు బహదూర్పుర నియోజకవర్గం ఫాతే దర్వాజా గాంధీ విగ్రహం నుండి బహదూర్పుర ఎక్స్ రోడ్స్ వరకు, దూద్ బౌలి, చందులల్ భారదారి, రమణస్తపుర, కిషంబాగ్ డివిజన్లు మీదగా కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో నిరసన యాత్ర సాగింది. మొదటగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురష్కరించుకొని అందరితో ఓటర్ల ప్రతిజయా చేయించిన అనంతరం ఈ నిరసన యాత్ర సాగింది. ఈ నిరసన యాత్ర లో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతు బీజేపీ ప్రభుత్వం ఎంఎన్ఆర్ఈజీఏ ను మార్చేసి వీబీజీఆర్ఏఎంజీ అని మార్చేసి మహాత్మా గాంధీ ఖ్యాతిని నీరుగాల్చాలని చూస్తోందని విమర్శించారు. బీజేపీ చేస్తున్న ఈ కుట్రను తరిమి కోట్టాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారానే గ్రామీణ ప్రాంతాలలో పేద కుటుంబాలకు కరోనా సమయంలో పని కల్పించారని, తద్వారానే నీ ప్రతి పేద కార్మికుల ఇంట్లలలో తినడానికి తిండి దొరికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఖలేదు సైఫుల్లాహ్, బహదూర్ పురా, చార్మినార్, యకతపురా నియోజకవర్గం ఇంచార్జిలు పులిపాటి రాజేశ్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, కె. రవి రాజ్ తో పాటు సీనియర్ నాయకులు జి. కన్నయ్య లాల్, ముజేహిద్ హుస్సేని, ఇక్బాల్, మీర్ మహమ్మద్ అలీ, భాను చందర్ యాదవ్, జ్యోతి శెట్టి, మహమ్మద్ ఫయాజ్, కృష్ణ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## అన్నదానం చేస్తున్న అయ్యప్ప ధర్మశాస్త్ర సేవా సమితి ప్రతినిధులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆస్పత్రుల వద్ద రోగి సహాయకులకు అన్నదానం అయ్యప్ప ధర్మశాస్త్ర సేవ సమితి ఆధ్వర్యంలో ఆస్పత్రుల ప్రాంగణాల్లో సుమారు 300 మంది రోగి సహాయకులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నార్తులు, అభాగ్యులకు అన్నదానం చేయడం తమవంతు కర్తవ్యమని, దశాబ్దకాలంగా అనేక సామాజిక, ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. నగరంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో చింతల్ అయ్యప్ప ధర్మశాస్త్ర సేవ సమితి అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పుల్లారావు, కోశాధికారి కేవీ రాజేంద్ర ప్రసాదరావు, సంయుక్త కార్యదర్శి సుబ్రహ్మణ్యం, తిరుపతి, యాదగిరి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులు కళా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 23 : కళాకారులు కళా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి నృత్య పరీక్షలు దోహదపడతాయని వక్తలు తెలిపారు. సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఎంఏ మొదటి బ్యాచ్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలను ప్రముఖ కళాకారులు పరీక్షా మండలి సభ్యులుగా దేవరకొండ వెంకట నాగసాయి, మాడభూషిణి రమణి సిద్ధి, డాక్టర్ జ్యోతి శేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షా ప్రక్రియ ద్వారా నృత్య రంగంలో ఉన్నత విద్యను అభ్యసించి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలని కోరారు. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ వ్యవస్థాపకురాలు పద్మా కళ్యాణ్ కళా రంగంలో చేస్తున్న సేవలను అభినందించారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### కొలను హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ దేవి ఆలయంలో నిర్వహిస్తున్న ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్?చార్జ్ కొలను హనుమంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తారమ్మ దేవి ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాలని, ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృప పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్–-మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, బహదూర్?పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిత్ర హిల్స్ కాలనీ నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను గాంధీ శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి బాధ్యతలు చేపట్టిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం గాంధీ గారు మాట్లాడుతూ...మిత్ర హిల్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్

**కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం : పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

అసోసియేషన్ వాసులంతా సమిష్టిగా కృషి చేస్తేనే కాలనీ సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కాలనీలో ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఎల్లవేళలా కాలనీ వాసులకు అందుబాటులో ఉంటూ సమస్యలపై స్పందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కలిసి పనిచేసి మిత్ర హిల్స్ కాలనీని ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రెడ్డి, మిత్ర హిల్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు దోనవల్లి వెంకట రమేష్, ఉపాధ్యక్షులు అంచట శ్రీనివాస రావు, జనరల్ సెక్రటరీ కెటిఆర్, ట్రెజరర్ అంచట సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీలు వెంకట సుబ్బారావు, అరుణ రెడ్డి, ఈసీ సభ్యులు మహేందర్, గోవర్ధన్, వెంకటేశ్వర రావు, శశిరెడ్డి, రాములు, గోపాల్ కృష్ణ, మాజీ అధ్యక్షులు విరపనేని శ్రీనివాసరావు, మాజీ సెక్రటరీ కమలాకర్ తో పాటు కాలనీ వాసులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫతేనగర్‌లో అంగరంగ వైభవంగా కంచి మహేందర్ జన్మదిన వేడుకలు



**సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు**

ఫతేనగర్ మేజర్ న్యూస్: బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ జన్మదిన వేడుకలు ఫతేనగర్‌లో భక్తి, శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్డులోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. జన్మదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి మూడున్నర కిలోల వెండి ఆభరణాలుతో పాటు తులం బంగారు బొట్టును భక్తి భావంతో కానుకగా సమర్పించారు. భక్తుల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా సాగింది. ఈ వేడుకలకు బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కంచి మహేందర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ఆయన చేస్తున్న కృషి మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులతో పాటు ఫతేనగర్‌కు చెందిన ఆల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కంచి మహేందర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజల హక్కులపై అవగాహన ఉండాలి

**రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్ర కుమార్**




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ప్రజల హక్కులు, చట్టాలపై సమాజంలోని ప్రతి పౌరుడుకు అవగాహన ఉండాలని రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్ర కుమార్ అన్నారు. చట్టాలపై సరైన అవగాహన ఉంటేనే హక్కులను కాపాడుకోవడంతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలమని తెలిపారు. ఆదివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ నవోదయ సిద్ధు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిల్ రూపొందించిన నూతన ఏడాది కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రత్యేకంగా ప్రజలు తమ హక్కులు, విధులు తెలుసుకొని న్యాయ వ్యవస్థను వినియోగించుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన కార్యక్రమాలు గ్రామ స్థాయి వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయవాది చీఫ్ అడ్వైజర్ పుట్ట పద్మారావు, జేఎన్టీఓయూ యూనివర్సిటీ ప్రొఫెసర్లు బిట్ల ప్రభాకర్, బి.క్రాంతి కిరణ్, ఓయూ చీఫ్ అడ్వైజర్ వెంకట్ దాస్, ప్రొ.సీబీఐటి చీఫ్ అడ్వైసర్ ఎం.స్వామి దాస్, సంస్థ ప్రతినిధులు డా.డిగ్గే బాబు, వి.మోహన్ రావు, దత్తా రెడ్డి, ఆనంద్, తలారి కుమార్, ప్రశాంత్ గాంధీ, సయ్యద్ ఫెరోజ్, ఏ.ప్రదీప్ కుమార్, మల్లేశం, డా.ఓంప్రకాష్, సాయిలు, ఎం.ఏ ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాకళారూపాలు, సాహిత్యం మంచి సమాజాన్ని నిర్మిస్తాయి!!-ప్రొ.కాశీం




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కళాసాహిత్యరంగాల్లో వర్గపోరాటం -అంశంపై ఓయూ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ సాహితీవేత్త ప్రొ.డాక్టర్ కాశీం ప్రసంగించారు.ప్రజాసాహిత్యం వల్ల ప్రజల్లో నైతిక వర్తన పెరుగుతుందని, వ్యక్తిత్వ వికాసం తో మంచి పౌరునిగా మంచి భర్తగా, మంచి తండ్రిగా, మంచి వ్యక్తిగా మారతాడని డా.కాశీం పేర్కొన్నారు. నిజమైన సాహిత్యాన్ని ప్రజలకు అందించాలని కోరారు. దోపిడీదారులకు, ధనికస్వామ్యానికి కొమ్ముకాసే సాహిత్యం వల్ల ప్రయోజనం లేదన్నారు. మనిషి కేంద్రంగా సాహిత్యం ఉండాలని సూచించారు. అభ్యుదయ భావజాలం సమాజిక ఆర్థిక రాజకీయ జీవితాలను బలంగా ప్రభావితం చేస్తాయన్నారు. అరసం, విరసం ఆవిర్భావ నేపథ్యాలను వివరించారు.ప్రస్తుత సంక్షుభిత కాలంలో ప్రజాస్వామిక విలువలను కాపాడే సాహిత్యం రావాలని కోరారు. అమరుల త్యాగాలను ప్రతి గుంపులో ప్రజలు చర్చకు తీసుకోవాలని సూచించారు. కొడవగంటి కుటుంబరావు, శ్రీశ్రీ, చరబండరాజు, గద్దర్, గూడ అంజయ్య శివసాగర్ ల సాహిత్యం స్ఫూర్తిదాయకమైందన్నారు.ప్రజాకళారూపాలు, సాహిత్యం సంప్రదాయ పద్ధతిను ప్రాధమికంగా తీసుకున్నా ఎన్నో ప్రయోగాత్మక ప్రక్రియలతో ప్రజలను చైతన్యం చేసే దిశగా అభ్యుదయ విప్లవ సాహిత్యాలు సాగాయని 55యేళ్ళ ప్రస్థానంలో ప్రత్యామ్నాయ ప్రజాక ళారూపాలు, సాహిత్యం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చాయన్నారు. పుస్తకావిష్కరణల సెషన్‌ను కుమారస్వామి, అరుణ్‌కాలా నిర్వహించారు.మేధోరంగం ,వర్గపోరాటాలు, ఫాసిస్టుసందర్భం అంశాలపై సరోజ్‌గిరి(ఢిల్లీయూనివర్సిటీ) వక్తగా ప్రసంగించగా ఈ కార్యక్రమానికి శశిధర్ అధ్యక్షత వహించారు.21వ శతాబ్ది విప్లవోద్యమాలు అంశంపై రవివర్మ ప్రసంగించారు. రాంకీ అధ్యక్షత వహించారు.ప్రజాకళామండలి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, విరసం కళాబృందంతోపాటు ఇతర రాష్ట్రాల కళాబృందాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు స్ఫూర్తిని నింపాయి.




ర్యాలీ :ఐద్వా మహాసభల సందర్భంగా ర్యాలీ: ముషీరాబాద్ మేజర్ న్యూస్

## మహిళల హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుంది




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళల హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు )జాతీయ ప్రధాన కార్యదర్శి నిషా సిద్దు అన్నారు. మహిళల నుంచి నాణ్యమైన విద్యను, వైద్యాన్ని దూరం చేస్తోందని ఆమె దుయ్యబట్టారు. రానున్న కేంద్ర బడ్జెట్ వైద్యం, విద్య రంగాలకు బడ్జెట్ పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ మఖ్దూంభవన్ ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్ ఎఫ్ ఐ డ బ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సదాలక్ష్మి, ఉపాధ్యక్షులు ఎస్.చాయదేవి, సహాయక కార్యదర్శి ఎం.డి ఫమీద,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.హైమావతి, మాదవితో కలిసి నిషా సిద్దు మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, నిధులను తగ్గించిందని విమర్శించారు. నగరాల పేర్లను మార్చినంత మాత్రాన మోదీ విశ్వగురువు కాలేరని, మహిళలకు ఉపాది అవకాశాలను కల్పించాలని, వారికి నాణ్యమైన విద్యను, వైద్యాన్ని అందించాలని, రక్షణ కల్పించాలని హితువుపలికారు. రాజస్థాన్ గత ప్రభుత్వం రూ.25 లక్షల వరకు చికిత్సను అందించే అవకాశాన్ని తగ్గించి, బిజెపి ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పేరుతో కేవలం రూ.5 లక్షల వరకే చికిత్సను అందిస్తున్నారని దుయ్యబట్టారు. మణిపూర్ మహిళలు, బాలికలపైన దాడులు జరిగినప్పటికీ మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని నిషాసిద్దు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎన్ ఎఫ్ ఐ డ బ్ల్యు నాయకులు షహీదా, అంజమ్మ, లావణ్య, ప్రమీల, బాలమణి, ఆర్.సునీత, చంద్రమ్మ పాల్గొన్నారు.

## దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు : నందికంటి శ్రీధర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అని తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. శనివారం రాత్రి మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్‌నగర్‌లో గల హనుమాన్ దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, బీఆర్ఎస్ సీనియర్ నేత వాసగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన కు ఘనస్వాగతం లభించింది. కాలనీ వాసు లు శ్రీధర్ ను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేశెట్టి రాములు, ఎండి అలీ, విట్టల్, లింగం, సురేష్ యాదవ్, జీవన్, నరహరిగౌడ్, బాబు, అంజయ్య, తోట శ్రీను, మహేష్, రాము, రాజు, మోహన్ గౌడ్, విజయేంద్ర పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్ కోరారు. ఆదివారం చిరాగ్ అలీ అబిడ్స్‌లోని హోటల్ రాయల్టన్‌లో ఆల్ ఇండియా అగర్వాల్ సమ్మేళన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, జాతీయ అధ్యక్షుడు గోపాల్ శరణ్ గార్గ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ గోయల్, అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ అగర్వాల్‌ను జీవితకాల సభ్యుడిగా చేరినందుకు రూ. 11 లక్షలు విరాళంగా ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా అనిరుధ్ కుమార్ అగర్వాల్ కూడా ప్రసంగించారు.

# ఆధునిక సవాళ్లలో హిందూ వారసత్వాన్ని కాపాడుకోవాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : ఆధునిక సవాళ్ల మధ్య హిందూ వారసత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. హిందూ సంస్కృతి పరిరక్షణ, కమ్యూనిటీ నెట్?వర్కింగ్, సాధికారత లక్ష్యంగా ఏర్పాటైన హెర్బ్ నేచురల్ ఇన్?స్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో నక్షత్ర సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రరావు పాల్గొని సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ పారిశ్రామికవేత్తలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఈ వేదిక ఒక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. హిందూ వారసత్వాన్ని కాపాడుకోవడంలో హెచ్.ఎన్.ఐ లాంటి సంస్థల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కేవలం ఒక నెట్?వర్క్ మాత్రమే కాదని విద్య, ఆధ్యాత్మికత, సామాజిక కార్యక్రమాల ద్వారా యువతను శక్తివంతం చేసే ఒక ఉద్యమమని ఆయన కొనియాడారు. హెచ్.ఎన్.ఐ ఆధ్వర్యంలో సాంప్రదాయ శ్లోకాలు, నృత్య ప్రదర్శనలు, నెట్?వర్కింగ్ అవకాశాలు, ఆధ్యాత్మికత, వేద జ్యోతిష్యం, ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన పెంపొందించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రాజా రాచూరి , సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత : ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ధనరాజ్ యాదవ్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్?లో శిల్పా పేరడైజ్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన వల్ల మానసిక ప్రశాంతతతో పాటు సానుకూల దృక్పథం పెరుగుతుందని అన్నారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల మధుసూదన్, సంబశివా రెడ్డి, జస్వంత్, అజయ్ చౌదరి, దివాకర్ రెడ్డి, ప్రదీప్ తాళ్ళూరి, కురుమూర్తి, మహిళా నాయకురాలు లలిత, కృష్ణ మంజరి, శిల్పా పేరడైజ్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మజ్లీస్ పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్.ఆసిఫ్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఎం. విద్యాసాగర్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్. పార్టీ ఆసిఫ్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఎం. విద్యాసాగర్ ఆదివారం దారుస్సలామ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ,నాంపల్లి ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌ల సమక్షంలో మజ్లీస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ ఓవైసీ ప్రత్యేకంగా విద్యాసాగర్ మెడలో పార్టీ కండువావేసి మజ్లీస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎం. విద్యాసాగర్ మాట్లాడుతూ ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో నెలకున్న సమస్యలను పార్టీ ఆధీష్టానికి,స్థానిక ఏమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి,సమస్యలను పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడతానని, డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కన్‌టెస్టెడ్ కార్పొరేటర్ ఎం. సాయి శిరిషా,జి.లక్ష్మమ్మ,బి.ఆర్.ఎస్. నేత అలీమ్‌తోపాటు పలువురు సీనియర్ నేతలు,కార్యకర్తలు మజ్లీస్ పార్టీలో చేరారు.



# సినిక్ జెన్ ఏఐ హ్యాకథాన్: చిత్ర నిర్మాణంలో సరికొత్త విప్లవం!

### హైదరాబాద్‌లో ఉత్సాహంగా సాగిన ఏఐ మైక్రో ఫిల్మ్ హ్యాకథాన్ -విజేతలకు బంపర్ ఆఫర్లు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: చలనచిత్ర రంగంలో కృత్రిమ మేధ (ఏఐ) ప్రాధాన్యతను చాటిచెబుతూ సినిక్ సంస్థ నిర్వహించిన 'జెన్ ఏఐ మైక్రో ఫిల్మ్ హ్యాకథాన్' ఘనంగా ముగిసింది. అన్నపూర్ణ ఫిల్మ్ స్కూల్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో యువ చిత్రకారులు, ఏఐ కంటెంట్ క్రియేటర్లు తమ సృజనాత్మకతతో అద్భుతాలు సృష్టించారు. 6 గంటలు.. 90 సెకన్లు.. అన్నీ ఏఐ మాయాజాలమే! దేశవ్యాప్తంగా వచ్చిన 250కి పైగా దరఖాస్తుల నుంచి వడపోసిన 60 మందికి పైగా ప్రతిభావంతులు ఈ హ్యాకథాన్?లో పాల్గొన్నారు. కేవలం ఆరు గంటల వ్యవధిలో పూర్తిగా ఏఐ టూల్స్ సహాయంతో 90 సెకన్ల మైక్రో సినిమాను రూపొందించడమే లక్ష్యంగా ఈ పోటీ సాగింది. కథా చర్చల నుంచి ఎడిటింగ్ వరకు ప్రతి దశలోనూ అత్యాధునిక ఏఐ సాంకేతికతను వినియోగించి పాల్గొన్నవారు అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ హ్యాకథాన్?కు న్యాయనిర్ణేతలుగా పరిశ్రమకు చెందిన దిగ్గజాలు వ్యవహరించారు:సివీ రావు (అన్నపూర్ణ స్టూడియోస్ సీటీఓ) , హవిష్ కొనేరూ (నటుడు--నిర్మాత), యోగేష్ కేఎంసీ (దర్శకుడు), భరద్వాజ్ (ఛాయ్?సూట్స్ ఏఐ కంటెంట్ హెడ్) సినిక్ వ్యవస్థాపకుడు భరత్ గుప్తా, సహ వ్యవస్థాపకులు పృథ్వీ రెడ్డి దేవిరెడ్డి, ఆకాశ్ చోడే ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, యువ ప్రతిభను ప్రోత్సహించారు. విజేతలకు ఉద్యోగ అవకాశాలు: హ్యాకథాన్?లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మూడు జట్లు విజేతలుగా నిలిచాయి. వీరికి ఛాయ్?సూట్స్ సంస్థలో కంటెంట్ క్రియేటర్లుగా నేరుగా ఉద్యోగ అవకాశాలు లభించాయి. అలాగే మోసక్ ఏఐ , కోయల్ ఏఐ సంస్థల నుంచి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందాయి.

## నాంపల్లి అగ్ని ప్రమాద ఘటన మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు-రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ షాప్‌లో శనివారం సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఒక్కొక్క కుటుంబాలకు ఒక్కోక్కరికి రూ.5లక్షల చొప్పున ఏక్స్‌గ్రేషియాను చెల్లిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. అగ్ని ప్రమాదం అత్యంత దురదృష్టకరమని,ఈ ఘటనలో ఐదుగురు అమాయకులు ప్రాణాలను కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి రూ.5లక్షల చొప్పున ఏక్స్‌గ్రేషియాను అందజేస్తామని ఆయన ప్రకటించారు. ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలను జారీచేసినట్లు ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్ని మాపక నిబంధనలు,భద్రతా ప్రమాణాలపై కఠినంగా వ్యవహారించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రాథమిక విచారణలో షాపు యాజమాని నిర్లక్ష్యంవల్లే ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని తమ విచారణలో తేలినట్లు, సంబంధిత వ్యక్తిని అదుపులోకిక తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అగ్ని మాపక ప్రమాదం ఘటనలో మృతి చెందిన వారి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....బి.బి. అమ్మ(60),అఖిల్ (7),ప్రణీత్ (11), మహ్మద్ ఇంతియాజ్(31),సయ్యద్ హబీబ్ (30)లు ఉన్నారని,మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలిచి ఉంటుందని ఆయన చెప్పారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో ధర్యాప్తును జరిపి,ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా కఠిన నియంత్రణ చర్యలు అమలు చేస్తామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ప్రతి పౌరుడు బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలి

### డిఆర్ఓ వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రతి పౌరుడు బాధ్యతతో ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటర్లే ఎంతో కీలక పాత్రను పోషించాలని డి.ఆర్.ఓ. వెంకటాచారి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓటర్ల ప్రతి జ్ఞ క్యాక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ శ్రీధర్,తహసిల్దార్ మహేందర్‌రెడ్డి,జిల్లా కలెక్టరేట్ ఏ.ఓ. విజయలక్ష్మి,రెవెన్యూ శాఖ సూపరింటెండెంట్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 25 : సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ స్త్రీ సేవాసంస్థ అధ్యక్షురాలు గురజాడ శోభా పేరిశీదేవి పిలుపునిచ్చారు. స్త్రీ సేవాసంస్థ సేవా కార్యక్రమాలలో భాగంగా వికలాంగులకు మూడు చక్రాల సైకిలతో పాటు హెచ్ఐవి వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందచేశారు. ఈ సందర్భంగా శోభా పేరిశీదేవి మాట్లాడుతూ.. తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నమని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు సంధ్యశ్రీ, కార్యదర్శి డీ. హేమలత, కోశాధికారి డీ. శైలజ, అరుణ, శ్రీవల్లి , సతీదేవి, నీలం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ షాప్ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు సానుభూతిని వ్యక్తంచేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లి స్టేషన్ రోడ్డులోని ఫర్నిచర్ షాప్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేయడమేగాక,తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళామని, బాధిత కుటుంబాలకు ఆదుకుంటామని,ఫైర్ సేఫ్టీకి సంబంధించి నియమ నిబంధనలను పాటించకుండా,అగ్ని ప్రమాద ఘటనకు కారణమైన దుకాణం యాజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుండా బల్దియా,పోలీస్, రెవెన్యూ,హైడ్రా అధికారులు సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించని భవనాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర మంత్రి కోరారు.

# మల్కాజిగిరిలో ఐదు దశాబ్దాల రైల్వే గేట్ల క్రాసింగ్ సమస్యకు చెక్...!

**▶▶ 27న వాజ్ పేయిగర్‌లో ఆర్‌యుబీ నిర్మాణ పనులు ప్రారంభం ▶▶ కేంద్ర ప్రభుత్వం రూ 74.47 కోట్ల నిధులు కేటాయింపు ▶▶ బీజేపీ, బీఆర్‌ఎస్ నడుమ జోరుగా..క్రెడిట్ వార్**






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని వాజ్ పేయి నగర్ లో మరో 24 గంటలలో ఆర్ యుబీ నిర్మాణం ప్రారంభం కానుంది. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు, ప్రయాణికులు సుమారు ఐదు దశాబ్దాలుగా వివిధ రైల్వే గేట్ ల వద్ద క్రాసింగ్ సమస్యలతో పడుతున్న బాధలు వర్ణనాతీతం. మల్కాజిగిరిలో ప్రధానమైన,జఠిలమైన సమస్యలలో ట్రాఫిక్ సమస్యగా చెప్పుకో వచ్చు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నలు మూలలా కొన్ని ఏళ్లుగా రైల్వే గేట్ ల వద్ద క్రాసింగ్ సమస్యలు నెలకొని ఉన్నాయి. ఇందులో ప్రధానమైనది వాజ్ పేయి నగర్. సికింద్రాబాద్ కు చేరువలోనే మల్కాజిగిరి, ఈసీఐఎల్ ఉండటంతో అనునిత్యం వేలాది వాహనాలు అటు, ఇటు రాకపోకలు సాగు తుంటాయి. నగరంలోని వివిధ ప్రాంతాల్లో తమ పనులు నిమిత్తం ఉద్యోగులు, వివిధ పాఠశాలు, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు అటు ఈసీఐఎల్, ఇటు మల్కాజిగిరి మీదు గా తమ గమ్యస్థానాలకు చేరుతుంటారు. ఈసీఐఎల్ నుంచి సికింద్రాబాద్ కు దగ్గరి దారి కావడంతో మల్కాజిగిరి, నేరేడ్ మెట్, ఆర్ కె పురం, మౌలాలి, ఉప్పరిగూడ తార్నాక ల మీదుగా వెళ్ళాల్సి ఉంటుంది. ముఖ్యంగా బస్సు ప్రయాణికులు మల్కాజిగిరి చౌరస్తా పరిసర కాలనీలలోని తమ నివాసానికి చేరుకోవాలంటే వారి అవస్థలు అన్ని ఇన్నీ కావు. ఇటు వాజ్ పేయ్ నగర్ , వినాయక్ నగర్ , కాకతీయనగర్, ఉప్పరి గూడ,ఈస్ట్ ఆనంద్ బాగ్ ల మీదుగానే చేరాల్సి ఉంటుం ది. ఇందులో ఆనంద్ బాగ్ ఆర్ యుబీ నిర్మాణ పనులను గతంలోనే మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఓ ఛాలెంజ్ గా తీసుకుని తన ఎన్నికల సమ యంలో మల్కాజిగిరి ప్రజలకు ఇచ్చిన హామీ లో భాగంగా పూర్తి చేసి ప్రజలకు ఈ ఆర్ యుబీని అందుబాటులోకి తీసుకుని వచ్చారు. దీంతో కొంత మేర మల్కాజిగిరి ప్రజలకు ఉపసమనం లభించింది.

దశాబ్దాలుగా నరకయాతన...

వాజ్ పేయిగర్ రైల్వేక్రాసింగ్ తో సుమారు ఐదు దశాబ్దాలుగా అనునిత్యం లక్షలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. దీనికి తోడు సమీపానే కాకతీయ నగర్, వినాయక్ నగర్ ప్రాంతాల్లోనూ రైల్వే గేటు క్రాసింగ్లు ఉన్నాయి. ఈ మార్గాల్లో గూడ్స్ రైళ్లు అధికంగా నడుస్తాయి. ఈ మూడు రైల్వే గేట్లు ఒక కిలో మీటరు పరిధిలో ఉంటాయి. ఈ మార్గాల్లో మౌలాలి, ఘట్ కేసర్, సనత్ నగర్ తదితర ప్రాంతాల కు రైళ్లరాక పోకలు సాగిస్తుంటాయి. ఒక్క గూడ్స్ రైలు వచ్చినా అన్ని గేట్లు ఒకే సారి పడతాయి. దీంతో వాహనాలు దారి మళ్లించే అవకాశం కూడా లేదు. అత్యవసర పరిస్థితి లో అంబులెన్స్ వచ్చినా ప్రత్యామ్నాయ దారి లేదు. ఈ గేట్లు తీసే వరకు వేచి ఉండాల్సిం దే. ఈ గేట్ కు ఇరువైపులా కిలో మీటరు వరకు వాహనాలు నిలిచి పోతుంటాయి. గేటు పడిన ప్రతిసారి ఇదే పరిస్థితి ఇక్కడ ఉంటుంది. దాదాపు ఐదు దశాబ్దాలుగా ఈ రైల్వే క్రాసింగ్ ల వద్ద వాహనదారులు, ముఖ్యంగా ఆర్టీసీ బస్సు ప్రయాణికులు

**నానా ఇబ్బందులు పడుతున్నారు.**

12 ఏళ్ళ క్రితమే శంకుస్థాపన..ఆరంభంలోనే ఆగిన ఆర్ యుబీ పనులు

ఈ సమస్య పరిష్కారానికి 2014 డిసెంబరు 3న అప్పటి మంత్రులు హరీశ్ రావు, మహేం దర్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి తదితరులు రూ.32.50 కోట్లతో ఆర్ యూబీ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అధికా రులు సర్వే చేసి అంచనాలు సిద్ధం చేశారు. ఈ రైల్వే గేటు సమీపంలోని రోడ్డు కింద జలమండలి, తాగునీటి పైపులు ఉండడంతో పాటు సమీప భగత్ సింగ్ నగర్ వైపు కొన్ని ఇళ్ళు సైతం తొలగించాల్సిన పరిస్థితి ఏర్ప డింది. దీంతో ఈ పనులు కాస్తా ఆరంభం లోనే అటకెక్కాయి.

**ఎట్టకేలకు ఆర్ యుబీ నిర్మాణానికి శ్రీకారం...**

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలో ఐదు దశాబ్దాలుగా ఉన్న ఆర్ యుబీ, ఆర్ ఓబీ సమస్యలను గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయాలలో ప్రజలు ఎలుగెత్తారు. ప్రజల ఇబ్బందులను అర్ధం చేసుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు ఈ సమస్య పరిష్కారానికి హామీనిచ్చారు. అవసరమైన చోట రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అండర్ బ్రిడ్జిలు నిర్మిస్తామని భరోసానిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఆర్ యుబీ, ఆర్ ఓబీ పనులు చేపట్టాల్సి ఉండటంతో గెలిచిన వెంటనే ఎంపీ , ఎమ్మెల్యే తమ వంతు ప్రయ త్నం చేశారు. కార్యాచరణ ప్రారంభించారు. ముఖ్యంగా రైల్వేకు సంబంధించిన పనులు కావడంతో పూర్తి




బాధ్యతను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ తీసుకున్నారు. ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వం వాజ్ పేయినగర్ లో ఆర్ యుబీ నిర్మాణానికి రూ. 74.47 కోట్ల నిధులు, సఫిల్ గూడ లో ఎల్ హెచ్ ఎస్ నిర్మాణానికి మరో రూ. 6 కోట్ల నిధులు కేటాయించింది. ఈ నెల 27 వ తేది ఉదయం 10:00 గంటలకు ఆర్ యుబీ పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హజరై, ఈ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయను న్నారు.

**ఎంపీ ఈటల రాజేందర్ కృషితో..**



మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం లోని వివిధ ప్రాంతాల్లో ఆర్ యుబీ, ఆర్ఓబీ నిర్మాణ పనులలో ఎంపీ ఈటల రాజేందర్ కృషి కొనియాడదగినది. ఆయన అనునిత్యం ప్రజలలో ఉంటూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, సంబంధిత కేంద్ర మంత్రు లు, అధికారులను కలిసి సమస్యలను వారికి వివరించి నిధులు తీసుకుని రావడంలోనూ, అభివృద్ధి పనులు ప్రారంభం చేయడంలోనూ, సమస్యలు శాశ్వత పరిష్కారం చేయడం లోనూ ఈటెల రాజేందర్ కృషి, తపన ప్రశంస నీయం. ముఖ్యంగా వాజ్ పేయి నగర్ ఆర్ యుబీ నిర్మాణం అనేది దశాబ్దాల కాలంగా మల్కాజిగిరి ప్రజల చిరకాల స్వప్నం. ఇక్కడ ఆర్ యుబీ నిర్మాణ పనులకు శ్రీకారం దిద్దిన మల్కాజిగిరి ప్రజల కలను సాకారం చేసిన ఘనత ఎంపీ ఈటల రాజేందర్ కే దక్కింద నడంలో అతిశయోక్తి లేదు.




**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిచొరవ..**

మల్కాజిగిరి పరిధిలో ఆర్ యుబీ, ఆర్ ఓబీ సమస్యల పరిష్కారానికి మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన వంతు కృషి చేశారనే చెప్పాలి. ఇక్కడ రైల్వే సమస్యలు, సమీపాన దేవాలయాలు, ఇళ్లు కోల్పోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఆయా సమస్యలను ఎమ్మెల్యే, రైల్వే ఉన్నతాధికా రులు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఎన్ ఓసీ ఇప్పించ డంలోనూ తన వంతు కృషి చేశారనే చెప్పాలి.

**కేంద్ర ప్రభుత్వ నిధులతోనే : క్యానం రాజ్యలక్ష్మి , వినాయక్ నగర్ కార్పొరేటర్**



వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోనే ఎక్కువగా రైల్వే గేటు క్రాసింగ్ సమస్యలు ఉన్నాయి. వాజ్ పేయినగర్ , కాకతీయన గర్, వినాయక్ నగర్ లలో రైల్వేగేట్ క్రాసింగ్ ల వద్ద 50 ఏళ్ళుగా సమస్యలు ఉన్నాయి. నేను కార్పొరేటర్ గా గెలిచిన తర్వాత ఈ సమస్యలను గతంలో కూడా పలు మార్లు రైల్వే ఉన్నతాధికారులు, ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళాను. ఫలితం లేకుండా పోయింది. మల్కాజిగిరి ఎంపీగా బీజేపీ నుంచి ఈటల రాజేందర్ గెలిచిన తర్వాతే ఈ అభివృద్ధి పనులకు కదలిక వచ్చింది.

ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలనే ఉద్దేశంతో ఎంపీ ఈటెల రాజేందర్ కృషి, పట్టుదల వల్లనే ఆర్ యుబీ, ఆర్ ఓబీల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. ఇందులో వాజ్ పేయినగర్ ఆర్ యుబీ నిర్మాణానికి రూ 74.47 కోట్లు విడుదల చేసింది. ఇందుకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేసిన కృషి అభినందనీయం. ఆయన పలు మార్లు ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి కేంద్రం నుంచి ప్రత్యేకంగా నిధులు తీసుకుని రావడంతో వాజ్ పేయి నగర్ లో ఆర్ యుబీ పనులకు నేడు మోక్షం లభించింది. కార్పొరేటర్ గా నా హయంలో ఆర్ యుబీ పనులు ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. **క్రెడిట్ వార్...**మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధి లో అభివృద్ధి పనుల క్రెడిట్ వార్ కొన సాగు తోంది. ఈ పనులు మేము చేశామంటే.., కాదు మేమే చేశామంటూ... మల్కాజిగిరి నియోజకవర్గంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నడుమ గత కొన్ని నెలలుగా సోషల్ మీడి యాలో క్రెడిట్ వార్ జోరుగా కొనసాగుతుం డటం కొసమెరుపు.

# డాష్ అండ్ డైనమిక్ లీడర్ ఇక లేడు

**-చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూధన్ రెడ్డీ మృతి**

**-శోక సంద్రంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూధన్ రెడ్డీ శనివారం సాయంత్రం మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వారం రోజుల క్రితం నానక్ రామ్ గూడ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అప్పటి నుండి ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం శనివారం సాయంత్రం మరింత విషమించడంతో మృతి చెందారు. చంపాపేట కార్పొరేటర్ గా ఉన్న వంగ మధుసూధన్రెడ్డి పదవి కాలం ఫిబ్రవరి పదవ తేదీతో ముగి యనుండగా అకస్మాత్తుగా మృతి చెందడం అందరిని శోకసముద్రంలో ముంచివేసింది. పార్టీ ల కతీతంగా ప్రతి ఒక్కరు బాధాతప్త హృదయంతో బాధను వ్యక్తం చేస్తున్నారు. గతంలో కౌన్సిలర్ గా బాధ్యతలు చేపట్టి ప్రస్తుతం చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ గా పదవీకాలం కొద్ది రోజుల్లో ముగియనుండగా శాశ్వతంగా ప్రజల మధ్య నుండి దూరం కావడం బిజెపి పార్టీకి తీరని లోటని నాయకులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిజెపిలో బలమైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న వంగా మధుసూదన్ రెడ్డి కర్మన్ ఘాట్ గ్రామ వాస్తవ్యులు ఎల్బీనగర్ నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో బలమైన బిజెపి నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఆయనకు ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు బిజెపి కార్పొరేటర్లు అనారోగ్యంతోనే మృతి చెందడం స్థానిక బిజెపి నాయకులను కలచివేస్తుంది. కార్పొరేటర్ ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత ప్రమాణ స్వీకారం జరుగకముందే లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ఆకుల రమేష్ గౌడ్ అప్పట్లో మృతి చెందారు. పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుందనగా చంపాపేట కా ర్పొరేటర్ వంగ మధుసూధన్రెడ్డి మృతి చెందడం స్థానిక బిజెపి నాయకులను, కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తుంది. ఇద్దరు కార్పొరేటర్లు అనారోగ్యం బారిన పడి మృతి చెందడం వారిని శోక సముద్రంలో ముంచి వేసింది.

# మూసాపేట్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

**ప్రజల ఆరోగ్యమే అభివృద్ధికి పునాది : వడ్డేపల్లి రాజేశ్వరరావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఓం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం శనివారం విజయవంతంగా ముగిసింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు, మూసాపేట్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ నాయకత్వంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగాపేద, మధ్యతరగతి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు.

ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని, ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలపై సమగ్ర సలహాలు ఇచ్చి, అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేయడం విశేషం. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిబిరాన్ని సందర్శించిన ఆయన, అక్కడ అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్యులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది. సేవాభావంతో నిర్వహించే ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, వైద్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొనగాప్రజల విశేష స్పందన లభించింది.

# కోకాపేట్‌లో యాదవ భవన్‌కు నూతన కమిటిని ఏర్పాటు చేయాలి

● 5 వేల కోట్ల రూపాయలతో యాదవ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి ● యాదవ జె.ఎ.సి ని బలోపేతం చేస్తాం
● యాదవ సంఘాల ఐక్యతే యాదవ జెఏసి ప్రధాన లక్ష్యం ● యాదవ జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ కోకాపేట్‌లో ఏర్పాటు చేసిన యాదవ భవన్‌కు గతంలో కుటుంబం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ట్రస్ట్‌ను రద్దు చేసి 33 జిల్లాల యాదవ జెఏసి నాయకులతో కలిసి నూతన యాదవ కమిటిని ఏర్పాటు చే యాలని యాదవ జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని కోరారు. ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని యశోదరానగర్ కాలనీలో యాదవ జెఏసి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 5 వేల కోట్ల రూపాయలతో యాదవ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో యాదవులకు ఇస్తానన్న హామీలను నెరవేర్చకపోతే రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ గ్రామాన యాదవ జెఏసి ని బలోపేతం చేసి యాదవుల అభ్యున్నతి, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. రాష్ట్రంలోని యాదవ సంఘాలను ఏకతాటిపైకి తీసుకువచ్చే విధంగా యాదవ జెఏసి ముందుకు సాగుతుందని అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సమావేశంలో యాదవ జెఏసి వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు సిద్ది రమేష్‌యాదవ్, అంబర్ పేట శ్రీనివాస్‌యాదవ్, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, యాదవ జెఏసి లీగల్ సెల్ కన్వీనర్ పొన్నం రవీందర్ యాదవ్, యాదవ జెఏసి యూత్ అధ్యక్షుడు గంగుల మధు యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు అంజియాదవ్, తోకల మహేష్‌యాదవ్, మీడియా కన్వీనర్ ప్రశాంత్ యాదవ్, మహేష్ యాదవ్, దేశబోయిన శ్రీశైలం యాదవ్, దొడ్ల రమేష్ యాదవ్, మాల్ల యాదయ్య యాదవ్, అచ్చన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చలో బాలాపూర్‌కు తరలిన హయత్ నగర్ నేతలు




హయత్ నగర్, మేజర్ న్యూస్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో గణేష్ అయినా ఆధ్వర్యంలో బాలాపూర్ లో నిర్వహించిన హిందూ ధర్మ రక్షణ సభకు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు, హిందూ సంఘాల కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం హిందువులంతా ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ దేవి జాతర వేడుకలు

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం గల శ్రీశ్రీశ్రీ చిత్తరమ్మ దేవి జాతర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, చిత్తరమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారు చేసిన ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు. అనంతరం ఆలయ కమిటీ వారు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, సలహాదారు కూన శ్రీనివాస్ గౌడ్, ఇతర సభ్యులు బాలరాజు, నరసింహ, ఇంద్రసేన గుప్తా, బుచ్చిరెడ్డి, పెంట రెడ్డి, గౌరిశెట్టి శివ,



సత్తయ్య ఇంద్రసేనారెడ్డి, స్థానిక డివిజన్ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేతకు మరింత చేయూతనివ్వాలి

## పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన సోషలైట్ అనన్య సిమ్లాయి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్ లో ఏర్పాటైన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన సోషలైట్ అనన్య సిమ్లాయి ప్రారంభించారు. విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రో త్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని, చేనేత అమ్మ చల్లని ఒడివంటిదని, చేనేత దుస్తులను ప్రతి ఒక్కరు ధరించాలని అనన్య సిమ్లాయి అన్నారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో సాంప్రదాయ వస్త్రాలు, చేతితో తయారు చేసిన ప్రత్యేక వస్త్రోత్పుల కలెక్షన్ వేదికగా పటాన్ పటోలా, బంధాని, బనారసి, పైథాని, కాశ్మీరీ, కాంత శారి, టస్సర్ సిల్క్, ఆర్గాన్జా, లక్నోవి, అజ్రాక్ చీరలు, సూట్లు మరియు కుర్తీలు, డ్రెస్ మెటీరియల్, ఆభరణాలు, బెడ్‌షీట్‌లు వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు. నేత కార్మికులను ప్రోత్సహించడం తో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని ఆయన తెలిపారు.

# శిల్పారామం మాదాపూర్‌లో చత్తీస్‌గఢ్ గాంధీ శిల్పబజార్ హస్తకళా ఉత్సవం



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న చత్తీస్‌గఢ్ గాంధీ శిల్పబజార్ హస్తకళా ఉత్సవం సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. బస్తర్ జిల్లాకు చెందిన గోండ్ పెయింటింగ్‌లు, మెటల్ క్రాఫ్ట్, వెదురు (బాంబూ)తో తయారు చేసిన వస్తువులు, గృహ అలంకరణ సామగ్రి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా





ఆదివారం నిర్వహించిన ఒడిస్సి కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. **ఒడిస్సీ నృత్య ప్రదర్శన :** సుస్మిత మిశ్ర శిష్య బృందం ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు శుక్లాం బరధరం, స్థాయి, శ్రీహరి స్తోత్రం, బసంత్ పల్లవి, సంజనిరి, తరంగ్ తదితర అంశాలను ప్రదర్శించారు. దివ్యశ్రీ, ఆర్వీ, సౌమ్య, ఆద్య, సంప్రీతి, అంకిత, తన్వి తదితరులు తమ నృత్య ప్రతిభతో ప్రేక్షకులను మెప్పించారు.కూచిపూడి నృత్య ప్రదర్శన : నిహారిక చౌదరి శిష్య బృందం దంతం భజామి, బ్రహ్మాంజలి, జతిస్వరం, దశావతార శబ్దం, అన్నమాచార్య కీర్తన, శివ తాండవ స్తోత్రం, జావళి, కూచిపూడి తల్లికి వందనం వంటి అంశాలను సమన్వి, లాలిత్య, మనస్విని, శ్రీష్టి, శృతి, నిత్య, హిమాన్వి, కైరా, నైనికా తదితరులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా అవసరాలకు తగ్గట్టు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సి పాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరి ంచాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలువురు పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు

● విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి ● రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. సందయ్య మెమోరియల్ ట్రస్ట్ అండ్ ఆర్కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఆలే ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి, అన్ని రంగాల్లో రాణించి అత్యున్నత స్థాయిలో నిలవాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయం చేయడానికి సందయ్య ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందంజ లో ఉంటుంది. బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్ పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్.కే.వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణులైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగంలో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారనే సదుద్దేశంతో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారని, ఇంతటి మంచి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని త్వరలో జరగబోయే బోర్డు ఎగ్జామ్ లో మంచి మార్కులతో పాస్ కావాలని వారు ఆకాంక్షించడం జరిగింది. సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్ కె వై ఫౌండేషన్ మరియు రవి కుమార్ యాదవ్ నగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్, గోపాలరావు, డివిజన్ ప్రెసిడెంట్ వంశీ, జయ శ్రీ రేపన్ రాజు, కే.వేణు, రేణుక, కర్ణాకర్, కనక చంద్రం, దినేష్, మనోజ్, భరత్, సందీప్, అరుణ్,సుంకరి సాయి, బ్రహ్మచారి, ప్రవీణ్,శివ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రముఖ నటుడు అలీ చేతుల మీదగా సిరిమల్లె శారీస్ షోరూంలో లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రదానం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రముఖ కథానాయిక సమంత?తో డిసెంబర్ 21న జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ నందు ప్రారంభించ బ?డి, స?మంత బ్రాండ్ అంబాజిడ?ర్?గా వ్యవహరిస్తున్న సిరిమ?ల్లె శారీ షోరూంకి విశేషమైన స్పంద?న వస్తుంది. పట్టు, ఫ్యాన్సి శారీల?లో కొత్త? వేలాది వెరైటీస్ క?లెక్ష?న్?ల?తో ఆడ?వాళ్ల?కు అభిమాన వ?స్త్రాల?యంగా నిలిచింది. ఓపెన్ అయ్యి ఒక నెల కావస్తున్న సందర్భంగా ఈ లక్కీ డ్రా తీశారు. ఎంత?గానో ఆధ?రించిన క?స్ట?మ?ర్ల?ను సంక్రాతి మరియు రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని బహామతులకు ఎంపిక చేశారు. కస్టమర్ల నమ్మకం మా దగ్గర ఉన్న వస్త్రాల మన్నిక మాకు ముఖ్య ప్రధానం గా నిలుస్తాయి,మొద?టి బ?హుమ?తిగా ఎంజీ కామెట్ కారు, ద్వితియ బహుమతి వజ్రాల హారం, తృతియ బ?హుమ?తిగా మూడు డ?బుల్ డోర్ రీఫ్రిజియేట?ర్?ల?ను ప్ర?క?టించారు. ఆదివారం నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమానికి అనుహ్య స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సినీ హాస్య న?టుడు అలీ




ముఖ్యఅతిథిగా పాల్గొని షోరూం యజమానులు సౌజన్య బొబ్బిలి, చంద్ర మోహన్ తిక్క, వాకా ఆంజన్ కుమార్, శ్రీనివాస రావు తక్కళ్లపల్లి ల?తో క?లిసి విజేత?లు సాయి సతీష్ ఫస్ట్ ప్రైజ్, అనూజ డైమండ్ నెక్లెస్ , ఆకాంక్ష ఫ్రిజ్, కిమ్ శుక- ఫ్రిజ్, వినీత- ఫ్రిజ్ బ?హుమ?తులు ప్రకటించారు.

## గోల్కొండ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో "జాగృత్ హైదరాబాద్-సురక్షిత హైదరాబాద్" సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గోల్కొండ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం గోల్కొండ కోటలో " జాగృత్ హైదరాబాద్-సురక్షిత హైదరాబాద్" కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు-వాటి నివారణ చర్యలు,ఫిర్యాదు చేయు విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. వి. అరవింద్ బాబు, గోల్కొండ జోన్ డి.సి.పి. జి.చంద్రమోహన్, టోలిచౌకి డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్,గోల్కొండ ఇన్స్పెక్టర్ పి. సైదులు,డి.ఐ. ఆంజయ్యతోపాటు జోన్‌కు చెందిన పలువురు ఇన్‌స్పెక్టర్లు,సబ్ ఇన్‌స్పెక్టర్లు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పోలీసు అధికారులు మాట్లాడుతూ సైబర్ మోసాలను నివారించడంలో,ఆర్థిక నష్టాలను తగ్గించడంలో ప్రజలకు అవగాహన కల్పించడం, సకాలంలో ఫిర్యాదు చేయడ ం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెం.1930కు కాల్ చేయాలని, ఈ సేవ 24 గంటలు అందుబాటులో ఉంటుందని,డయల్ 1930 ద్వారా తక్షణం ఫిర్యాదు చేయడంవల్ల మోస పూరిత లావాదేవీలను నిలిపివే యడానికి అవకాశాలు ఏక్కువ గా ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు,సోషల్ మీడియా నేరాలు,గుర్తింపు దొంగతనం తదితర సైబర్ నేరాలను సులభంగా ,సమర్థతవంతంగా ఫిర్యాదు చేయడానికి జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ను వినియోగించుకోవాలని వారు ప్రజలను కోరారు. నగర పోలీసు అధికారులు హైదరాబాద్ సిటీ పోలీసుల అంతర్గత సైబర్ నేరాల నివారణ అవగాహన కార్యక్రమైన సి-మిత్ర సైబర్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. ఈకార్యక్రమం కింద శిక్షణ పొందిన పోలీసు సిబ్బంది సైబర్ మిత్రలుగా వ్యవహారిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వెళ్ళావల్సిన అవసరం లేకుండానే ఫిర్యాదులను ఎఫ్.ఐ.ఆర్.లుగా మారుస్తూ బాధిత పౌరులకు సహాయం అందజేస్తారన్నారు. పాఠశాలలు, కళాశా లల విద్యార్థుల్లో సైబర్ అవగాహన పెంపొందిం చేందుకు రూపొందించిన "సైబర్ సింబాస్" కార్యక్రమం గురించికూడా వివరించారు. ఓ.టి.పి. లు,పిన్ నెంబర్లు,సి.వి.వి. నెంబర్లు లేదా పాస్ వర్డ్సను ఏవరికి తెలియజేయరాదని,అనుమానస్పద ,తెలియని లింకులను క్లిక్ చేయరాదని,అనుకోని కాల్స్, ఈమెయిల్స్, సందేశాలను నమ్మకూడదని,యాప్‌లను అధికారిక వనరులనుంచి డౌన్‌లోడ్ చేయాలన్నారు.







## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ లోనే డిఫెన్స్ కాలనీ వద్ద వికలాంగుడైన మతిస్థిమితం లేని వ్యక్తి అరుస్తూ అలజడి సృష్టించడంతో స్థానికులు 100కు డయల్ చేశారు. దీంతో పోలీస్ పెట్రోలింగ్ వాహన సిబ్బంది ఎల్బీనగర్ ఎస్హెచ్ఓ ఆదేశాల మేరకు అబ్దుల్లాపూర్మెట్ సాలేటి ఆశ్రమంలో చేర్చారు. కాగా, ఈనెల 23వ తేదీన ఉదయం ఆశ్రమంలో చేరిన వ్యక్తి మరణిం చినట్లు ఆశ్రమ నిర్వాహకులు పోలీస్ స్టేషన్కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## నీలం మధును కలిసిన వడ్డెర సంఘం నేతలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మెదక్ కంటెస్టెంట్ ఎంపీ, కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజు వడ్డెర సంఘం నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కమిటీ చైర్మన్ ఎత్తిరి బీమ్ రాజ్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనికి నీలం మధు సానుకూలంగా స్పందించినట్లు భీమ్రాజ్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల పోరాటాలకు అండగా 'ఐద్వా' నిలుస్తుంది!!






ముషీరాబాద్,మేజర్న్యూస్ ః భారతదేశంలో అన్యాయాన్ని ప్రతిఘటించిన ప్రతి ప్రాంతంలోనూ బలహీనులకు అండగా ఐద్వా జెండా నిలిచిందని మాజీ ఎంపీ ఐద్వా జాతీయ ప్యాట్రన్ బృందాకారణ్ స్పష్టం చేసారు. ఐద్వా14 వ జాతీయ మహాసభల్లో ఆమె మాట్లాడారు. సోషలిజమే సమాజాభివృద్ధికి ప్రత్యామ్నాయమన్నారు వామపక్షాలకు ప్రజలకు అండగా నిలవాలని ఆమె కోరారు. మహిళలను అణచివేయాలనే ఉద్దేశ్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కుట్రలను సంఘటిత శక్తితో మహిళాలోకం తిప్పికొట్టాలని ఐద్వా అఖిలభారత అధ్యక్షురాలు పికే శ్రీమతి పిలుపునిచ్చారు. మనదేశంలో అత్యంత సాహసోపేతమైన పరివర్తన కలిగించే మహిళాపోరాటలు తెలంగాణలో జరిగాయని ప్రొ.శాంతాసిన్హా అన్నారు. మహిళలు తమ హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడినందుకే అవి నేడు ఉనికిలో ఉన్నాయని మిరియం ధావ్లే ఐద్వా ప్రధాన కార్యదర్శి అన్నారు.బాలకలకు 18సంవత్సరాల వయస్సు వరకు విధ్యహక్కును విస్తరించాలని సభ లోని వక్తలు కోరారు. హక్కుగా మహిళల ఆరోగ్యం ఉండాలని కోరారు. మహిళల, ఆర్థిక సామాజిక హక్కుల పరిరక్షణకోసం .సాధన కోసం ఐద్వా మహిళాపోరాటలకు అండగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు.

# స్థానికంగా ఏర్పాటు చేస్తున్న వైద్యశాలతో ప్రజలకు ఎంతో ఉపయోగం



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. ప్రజల సౌకర్యం మేరకు స్థానికంగా ఏర్పాటు అవుతున్న వైద్యశాలల ద్వార వారికి ఎంతో ఉపయోగం ఉంటుందని బోరబండ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన ఆశాభావం వ్యక్తం చేశారు. డివిజన్ పరిధిలోని ఎన్‌ఆర్‌ఆర్‌పురం సైట్ 1లో ఏర్పాటు చేసిన లైఫ్ కేర్ వెల్నెస్ క్లీనిక్ ను ఆదివారం హబీబా సుల్తాన ప్రారంభించారు. అనంతరం హాసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించి హబీబా సుల్తాన మాట్లాడుతూ వ్యాపారం దృష్టితో కాకుండా ఇక్కడ నివసిస్తున్న పేద, మద్య తరగతి ప్రజలకు ఖర్చు అలాగే చికిత్స పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డాక్టర్లు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హాసుపత్రి నిర్వహాకులు అక్బర్ అలీ సౌదాగర్, డాక్టర్లు బెజలీల్, డా. ఇజాక్ షిమోన్, ఎన్‌ఆర్‌ఆర్‌పురం బస్తీ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## జలమండలి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హెచ్‌ఎండబ్ల్యుఎస్ అండ్ ఎస్‌బి జలమండలి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆదివారం బేగంపేటల్‌లోని జ్యోతిరావు పూలే భవన్‌లో రాష్ట్ర డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు చేతులమీదుగా లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లును అసోసియేషన్ ముఖ్య నేతలు ప్రత్యేకంగా ఆయనకు శాలువాకప్పి ఘనంగా సత్కరించి,నూతన సంవత్సర క్యాలండర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ కాలే యాదయ్య, గౌరవ అధ్యక్షులు జి.లక్ష్మినారాయణ,వైస్ చైర్మన్ శంకర్ ప్రకాష్, అధ్యక్షులు జి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బి. నర్సింగ్‌రావు, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. ఆశోక్, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి. దేవేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. ఉదయ్‌కుమార్, కోశాధికారి ఎం.



ప్రేమ్‌కుమార్,వైస్ ప్రెసిడెంట్ జి. శంకర్,దుర్గా ప్రసాద్, రాజేష్ నాయక్, ఎస్. చంద్రకాంత్,కె. గణేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సలహాదారును కలిసిన తెలంగాణ ఉద్యమకారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఆదివారం సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల కోసం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జరిగే విష్ణువర్ధన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షు డు యాదిరెడ్డి, ఇబ్రహీంపట్నం నిజముగార్ల ఫోరం కన్వీనర్ జంగయ్య గౌడ్, పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ అధ్యక్షుడు రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

★18 ఏళ్లు పూరైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : జిల్లా రెవెన్యూ అధికారి మంగిలాల్






వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 25)ఃప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని , 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా రెవెన్యు అధికారి మంగిలాల్ అన్నారు.ఆదివారము వికారాబాద్ జిల్లా కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురష్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిగించుకోవాలని సూచించారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన ఎనిమిది మందికి ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కార్డ్స్ పంపిణి చేశారు. ప్రజాస్వామ్యములో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించుకున్న ఐదు మంది సీనియర్ సిటిజన్స్ కు ఈ సందర్భంగా శాలువా లతో సన్మానం చేశారు. ఓటరు అవగాహనా కార్యక్రమాలలో గెలుపొందిన వారికీ సర్టిఫికేట్ లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా స్వీప్ అధికారి సత్తార్ , తహసిల్దార్ లక్ష్మినారాయణ, జిల్లా వైద్యాధికారి స్వర్ణ కుమారి, జిల్లా పౌర సంబంధాల అధికారి చెన్నమ్మ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ అలీ , సిబ్బంది ,వెంకటేష్ ,అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీని వీడి భారీగా బిఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

గండిపేట్ మేజర్ న్యూస్ (జనవరి 25) బండ్లగూడ జాగిర్ సర్కిల్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రోజురోజు బలహీనపడుతుంది. గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది కీలకమైన నాయకులు పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరుతున్నారు. ఏ ప్రాంతంలోనైనా అధికారంలో ఉన్న పార్టీలోకి చేరడం చూశాం కానీ! రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దీనికి భిన్నంగా అధికార పార్టీని వీడి ప్రతిపక్షంలోకి చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ మారడానికి ముఖ్య కారణాలు ఎన్నో ఉన్నాయి.. ముఖ్యంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను పట్టించుకునే పెద్దదిక్కు లేకపోవడం ఒక కారణమైతే. రానున్న ఎన్నికల్లో తమకు టికెట్టు దక్కుతుందో లేదో అని సందేహంతో మరికొంతమంది పార్టీని వీడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఇలా అధికారంలో ఉన్న పార్టీ బలహీన పడడం మంచిది కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీకి చెందిన పెద్ద నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం పై దృష్టి సారించకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గడ్డు కాలమేనని హెచ్చరిస్తున్నారు. ఆదివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో పార్టీ మారిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి రాజేష్ ఆయనతోపాటు కార్తీక్, గణేష్, జుట్ల నవీన్ కుమార్, వంశీ, నవీన్ కుమార్,యశ్వంత్, చందు యాదవ్,అభి గౌడ్, సాయి, ప్రశాంత్, మనోహర్, సన్నీ, విజయకుమార్, గాజుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతం.. కళావైష్ణవి నృత్యం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :: కే.మానస చక్రపాణి, సత్యశిరీషా కూతురు -కళావైష్ణవి( గాంధీనగర్ బ్యాంక్ ఆఫ్ బరోడా కాలనీ) 8వ తరగతి చదువుతున్నది. హిమాయత్‌నగర్ శ్రీచైతన్య స్కూల్లో చదువుకుంటుంది. నృత్యగురువు పిన్నా జ్వాలాముఖి.వైష్ణవి ఆర్ట్ క్రియేషన్స్ కళావిజయలక్ష్మి నిర్వహణలో ఈ సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. కళావైష్ణవి ప్రదర్శించిన సంప్రదాయ నృత్యం విశేషంగా అలరించింది. సమ్మోహనంగా సాగింది!! కళావైష్ణవి ఆర్ట్ క్రియేషన్స్ కల్చరల్ ఈవెంట్!! : కళావైష్ణవి ఆర్ట్ క్రియేషన్స్, కళా విజయలక్ష్మి ఫణిరాజు ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో భక్త బృంద భజనలు, భక్తిగీతాలు,నృత్య,కవితారవళి-కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాన్ని కళా విజయలక్ష్మి ఫణిరాజు నిర్వహించారు. కార్యక్రమంలో కళావీఎస్‌జనార్ధనమూర్తి అధ్యక్షులు త్యాగరాయగానసభ పాల్గొన్నారు. కళాసురేష్ బృందంచే భజనావళి, ఆచార్య టి.గౌరీశంకర్(ముఖ్యఅతిథి,పూర్వ రిజిస్ట్రార్ తెలుగు విశ్వవిద్యాలయం), సుమిత్ర కవయిత్రి పాల్గొన్నారు. భక్తిగీతాలను ఆలపించినవారు- చింతలపాటి మూర్తి,ఉదయ్‌కుమార్,అద్దేపల్లి రాధాకృష్ణ,చి వలూరి సంయుక్త సుధా భక్తిగీతాలను ఆలపించారు.కళావైష్ణవి,పులగం హర్షతశ్రీ,పులగం కుందనిక శ్రీ -సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు.

## శివపురి కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః మనికొండ డివిజన్‌లోని శివపురి కాలనీ కొత్త కార్యవర్గాన్ని మాజీ సర్పంచ్ యాలల నరేష్ ఆద్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా యు. మధు, ఉపాధ్యక్షులు కె. సావిత్రి, శివగంగా, ఈ. రమణయ్య, జనరల్ కారదర్శి డి. నాగిరెడ్డి, జాయింట్ సెక్రటరీ పి. సత్యనారాయణ, కోశాధికారి ప్రవీణ్‌కుమార్, యూత్ ప్రసిడెంట్ నరేష్‌యాదవ్, ఆర్గనైజర్ సెక్రటరీ వెంకటేశ్, రాజు సాగర్‌లని ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సంఘటితంగా పోరాడాలి



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 22)ః మణికొండలోని ఆర్యవైశ్య సంఘాలు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్ ఆద్వర్యంలో ఆదివారం వాసవి మాత ఆలయం నిర్మాణం కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే వారంలో అందరు వెళ్లి గండిపేట మండల్ ఎమ్‌ఆర్‌ఓ, ఆర్‌డిఓ మరియు జిల్లా కలెక్టర్‌ని కలిసి గుడి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని నిర్ణయించడం జరిగింది. అనంతరం కొత్తగా గండిపేట మండల్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఎన్నుకొబడిన ప్రభాకర్‌ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యదర్శి కాచం నాగరాజు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సాయిరాం, పుప్పాలగూడ శాఖ అధ్యక్షులు ధరమ్ వేణుమాధవ్, మణికొండ మహిళా విభాగం కార్యదర్శి మహలక్ష్మీ, కోశాధికారి దేవి ప్రియా, ప్రణీత్, శ్రవణ్, సమతా, గాయత్రి, వీరు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆశయాల అమలే నిజమైన గణతంత్రం

▶▶ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ▶▶ జిల్లా కలెక్టర్ మను చౌదరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 25)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపకల్పన చేసి అమలు చేసిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులను ప్రతి పౌరుడు గౌరవిస్తూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ప్రజలు ఐక్యతతో ముందుకు సాగుతూ, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని సద్వినియోగం చేసుకుని జిల్లా సమగ్రాభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం -14వ జాతీయ మహాసభ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఏఐడీ డబ్ల్యూఏ) 14వ జాతీయ మహా సభ జనవరి 25 నుండి 28, 2026 వరకు హైదరాబాద్‌లోని ఆర్‌టిసి కళ్యాణ మండపంలో, కామ్రేడ్ సరోజినీ బాలానందన్ నగర్, కామ్రేడ్ చంద్రకళ పాండే హాల్‌లో జరుగుతోంది. 26 రాష్ట్రాల నుండి సుమారు 850 మంది ప్రతినిధులు మరియు పరిశీలకులు ఈ మహాసభలో పాల్గొంటున్నారు. మహాసభ మొదటి రోజున ఏఐడీడబ్ల్యూఏ జాతీయ అధ్యక్షురాలు పి.కె. శ్రీమతి జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది మరియు అతిథులు, ప్రతినిధులందరూ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఏఐడీడబ్ల్యూఏ కార్యకర్తలు సంఘం యొక్క మహోజ్వల పోరాటాలకు వందనం చేస్తూ ఏఐడీడబ్ల్యూఏ జిందాబాద్ మరియు ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదాలను ఉత్సాహంగా ఇచ్చారు.

ఈ మహాసభను ప్రముఖ నటి మరియు స్క్రీన్ రైటర్ రోహిణి మొల్లెటి ప్రారంభించారు. ఏఐడీడబ్ల్యూఏ జాతీయ అధ్యక్షురాలు పి.కె. శ్రీమతి ప్రారంభ సమావేశానికి అధ్యక్షత వహించారు. 2023 నుండి మరణించిన మహిళా మరియు ఇతర ప్రజాస్వామ్య ఉద్యమాల నాయకులు, కార్యకర్తల స్మృతికి నివాళు లర్పిస్తూ ఆమె సంతాప తీర్మానాన్ని చదివి వినిపించారు. మరణించిన సాంస్కృతిక ప్రముఖులకు, మేధావులకు మరియు మతపరమైన, ఎన్నికల అనంతర హింస బాధితులకు నివాళులర్పించారు. ప్రముఖ విద్యావేత్త మరియు స్వాగత కమిటీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ శాంతా సిన్హా మహాసభ ప్రతినిధులకు స్వాగతం పలికారు. ఆమె నేటి ప్రపంచంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను, ముఖ్యంగా ఎన్నికల రాజకీయాలలో మహిళల పాత్ర మరియు పని, ఆరోగ్యం, విద్య హక్కుల కోసం జరుగుతున్న పోరాటంపై దృష్టి సారిస్తూ వివరించారు. ప్రముఖ నటి మరియు స్క్రీన్ రైటర్ రోహిణి మొల్లెటి ఏఐడీడబ్ల్యూఏ కార్యకర్తల పోరాటాలను అభినందిస్తూ, 14వ జాతీయ మహాసభను ప్రారంభించడం తనకు గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఆమె ఇంగ్లీష్, తెలుగు, తమిళం మరియు మలయాళ భాషలలో ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రగతిశీల ఆలోచనలు మరియు పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారులు, రచయితలు మరియు ప్రదర్శనకారుల పాత్రను హైలైట్ చేశారు.

ఏఐడీడబ్ల్యూఏ పోషకురాలు మరియు మాజీ ఎంపీ బృందా కరత్ చేసిన ముఖ్యోపన్యాసంలో, రాజకీయ అణచివేత, మహిళలపై హింస మరియు సామాజిక, ఆర్థిక అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంలో ఏఐడీడబ్ల్యూఏ యొక్క ముఖ్యమైన పాత్రను నొక్కి చెప్పారు. పాలస్తీనా మరియు వెనిజులాలోని సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలతో సంఘీభావాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు మరియు మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగిపోవడంపై సిగ్గును వ్యక్తం చేశారు.

జాతీయ సదస్సు ఈ సవాలును స్వీకరించి, ఈ పెరుగుతున్న ధోరణిని ఎదుర్కోవడానికి వ్యూహాలను కనుగొంటుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఐద్వా నలుగురు మహిళలను ప్రతిఘటనకు ప్రతీకలుగా సత్కరించింది: తమిళనాడుకు చెందిన రాణి, బీహార్‌కు చెందిన బీబీ రుక్సార్, పుదుచ్చేరికి చెందిన యువ పర్వతారోహకురాలు దివ్య అరుణ్ మరియు రాజస్థాన్‌కు చెందిన రజియా బాను. ఈ మహిళలు తమ వ్యక్తిగత అనుభవాలను, తాము ఎదుర్కొన్న సవాళ్లను మరియు న్యాయం కోసం తాము చేసిన నిరంతర పోరాటాన్ని వివరించారు. వారి పోరాటాలలో ఐ ద్వా

పాత్ర గురించి మరియు అది వారిని విస్తృత మహిళా ఉద్యమంతో ఎలా అనుసంధానించిందో వారు మాట్లాడారు. ఈ సదస్సు తెలంగాణ నుండి తొలి మహిళా జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి అయిన మిహాను కూడా సత్కరించింది. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ , ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘటన్ మరియు ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ నాయకులు సదస్సుకు శుభాకాంక్షలు తెలిపారు. పీకే శ్రీమతి అధ్యక్షోపన్యాసంతో ప్రారంభోత్సవ సమావేశం ముగిసింది.ఆర్టీసీ గ్రౌండ్‌లో భారీ ర్యాలీ మరియు బహిరంగ సభ జరిగింది

ఈ సభలో జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి, అఖిల భారత ప్రధాన కార్యదర్శి మరియం ధవళే, బృందా కరత్, అఖిల భారత ఉపాధ్యక్షురాలు సుభాషిణి అలీ మరియు కోశాధికారి పుణ్యవతి ప్రసంగించారు.. బహిరంగ సభకు స్వాగతోపన్యాసం ఐ ద్వా తెలంగాణ కార్యదర్శి మల్లు లక్ష్మి, వందన చేశారు

# ఓటుకు నోటుతో అభివృద్ధిని బేరం పెట్టొద్దు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ (సోషల్ ఫౌండేషన్) తెలంగాణలోని 33 జిల్లాల్లో 1 మిలియన్ ఓటర్ల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. నో నోట్, ఓన్లీ ఓట్, ఓటుకు నోటుతో మీ అభివృద్ధిని బేరం పెట్టుకోవద్దని మిలియన్ ఓటర్లలో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందనీ యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు అన్నారు. ఆదివారం నగరంలో సమావేశం జరిగింది. సభను ఉద్దేశించి జాతీయ కన్వీనర్ డాక్టర్ దిలీప్ రావు మాట్లాడుతూ ప్రతి ఓటరుకు సాధికారత కల్పించడానికి ఒక స్పష్టమైన పిలిపిస్తున్నామని తెలిపారు. ఓట్ల కోసం డబ్బును స్వీకరించడం అనేది వారి సమాజ భవిష్యత్తు అభివృద్ధికి, పరిశుభ్రమైన నీరు, మంచి రోడ్లు, నాణ్యమైన విద్యకు నష్టం కలిగించే లావాదేవీ అని పౌరులను అర్థం చేసుకోవాలని కోరారు.ఓటు విక్రయించే వస్తువు కాదనీ, ఇది పవిత్రమైన విధి ప్రజాస్వామ్యానికి పునాది. అన్నారు.ప్రచారంలో అట్టడుగు స్థాయికి చేరుకోవడం, వీధి నాటకాలు, డిజిటల్ కంటెంట్, కమ్యూనిటీ వర్క్ షాప్లు వంటివి అవగాహన కల్పించడానికి ఉపయోగించబడతాయన్నారు. నగదు కోసం వారి ఓటును జప్తు చేయడం జవాబుదారీతనం మరియు వారి స్వంత ప్రాంతాలలో నిజమైన పురోగతిని ఎలా అడ్డుకుంటుంది అని వివరిస్తుంది.

యునైటెడ్ వోటర్స్ సోషల్ ఫౌండేషన్ అనేది ఓటరు అవగాహన కోసం, ఓటింగ్ విలువను వారి ఓటింగ్ హక్కులను ప్రోత్సహించడానికి అంకితమైన పక్షపాతరహిత సంస్థ అన్నారు. సమావేశంలో జాతీయ కార్యదర్శి డాక్టర్ సందీప్ రెడ్డి, సంతోష్, శ్రీనివాస్, స్రవంతి, మధు, మహేందర్ వివిధ జిల్లాల నుంచి పలువురు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కిసా అరంగేట్రం

## భారతీయ వేడుకల దుస్తులకు కొత్త స్టైల్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : పురుషుల కోసం ప్రత్యేకమైన ఎథ్నిక్ ఫ్యాషన్ డిజైనర్ బ్రాండ్ కిసా హైదరాబాద్‌లో తన తొలి స్టోర్‌ను ప్రారంభించనుంది. నగరంలోని సారత్ సిటీ మాల్‌లో ప్రారంభం కానున్న ఈ స్టోర్ ద్వారా ఆధునిక డిజైన్, ఆకర్షణీయమైన రంగులు, వినూత్న ఆలోచనలతో భారతీయ వేడుకల దుస్తులకు కొత్త రూపాన్ని అందించనుందని సంస్థ తెలిపింది. సాంప్రదాయ ఎథ్నిక్ వేర్‌కు భిన్నంగా, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ఫ్యాషన్‌ను అందించాలనే లక్ష్యంతో కిసా ప్రారంభమైంది. ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ బ్రాండ్ ధైర్యమైన రంగులు, కొత్త స్టైల్స్, ఆధునిక డిజైన్‌లతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఫ్యాషన్‌ను కేవలం సంప్రదాయ పరిమితుల్లో కాకుండా, వ్యక్తిగత అభిరుచుల ప్రతిబింబంగా చూపించడమే కిసా ప్రత్యేకతగా సంస్థ పేర్కొంది. ఆన్‌లైన్‌లో మంచి ఆదరణ పొందిన కిసా ఇప్పటికే బెంగళూరు, కోల్‌కతా నగరాల్లో స్టోర్లను విజయవంతంగా నిర్వహిస్తోంది. హైదరాబాద్‌లో వేగంగా మారుతున్న ఫ్యాషన్ ట్రెండ్‌కు అనుగుణంగా తన ప్రత్యేక స్టైల్‌ను తీసుకురావడం సహజమైన తదుపరి అడుగుగా భావిస్తున్నట్లు కిసా అప్పారెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు యశ్ సరవాగి తెలిపారు. హైదరాబాద్ తమ ఆన్‌లైన్ అమ్మకాలలో ముఖ్యమైన నగరమని, ఇక్కడి కస్టమర్లు తమ బోల్డ్ డిజైన్‌లను ఎంతో ఆదరిస్తున్నారని ఆయన అన్నారు.

సారత్ సిటీ మాల్‌లోని ఈ స్టోర్‌ను ఆధునిక హైదరాబాదీ కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు సంస్థ వెల్లడించింది. పెళ్లిళ్లు, పండుగలు మరియు ప్రత్యేక సందర్భాల కోసం కిసా సిగ్నేచర్ ఎథ్నిక్ కలెక్షన్స్ అందుబాటులో ఉండనున్నాయి. ఇది కేవలం ఒక స్టోర్ ప్రారంభమే కాకుండా, యువత కోసం పురుషుల ఎథ్నిక్ ఫ్యాషన్‌ను కొత్తగా ఆలోచించాలనే కిసా విజన్‌కు మరో ముఖ్యమైన అడుగుగా నిలవనుందని సంస్థ అభిప్రాయపడింది.

# కైతలాపూర్‌లో అన్నదానం, ఆరోగ్య శిబిరం

## బస్తీ సమస్యలపై దృష్టి సారించిన బండి రమేష్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కైతలాపూర్ రాఘవేంద్ర సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం ఉచిత ఆరోగ్య శిబిరం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వసుంధర ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఆరోగ్య శిబిరంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు.

ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం ఆయన బస్తీని సందర్శించి, ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను బస్తీ సభ్యుల నుంచి వివరంగా తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూము మనోజ్, రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షురాలు కైలా, యూత్ కాంగ్రెస్ మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేష్, బస్తీ సభ్యులు రూప, స్వామి గౌడ్, బీరప్ప, లక్‌పతి, వెంకటేష్, సతీష్ తో పాటు యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌బీనగర్‌లో రెడ్డి బిజినెస్ మీట్

## 1500 మందితో ఘనంగా ఆర్ బిజీ సమావేశం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రెడ్డి బిజినెస్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెడ్డి బిజినెస్ మీట్ ఎల్‌బీనగర్ బీఎన్ రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ బిజీ ఫౌండర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ అడ్వైసర్ లోకేంద్ర రెడ్డి నాయకత్వం వహించగావివిధ రంగాలకు చెందిన దాదాపు 1500 మంది వ్యాపారవేత్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.ఈ బిజినెస్ మీట్‌లో వ్యాపార అభివృద్ధి, బిజినెస్ ప్రామోషన్స్, మార్కెటింగ్ అవకాశాలు, నెట్‌వర్కింగ్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. వ్యాపార రంగంలో ఎదురయ్యే సవాళ్లు, అవకాశాలపై నిపుణులు తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కూల్ ఎవరెస్ట్ ఐస్‌క్రీమ్ అధినేత యక్కంటి వెంకట రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొని, కూల్ ఎవరెస్ట్ ఐస్‌క్రీమ్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయనను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వెంకట రెడ్డి మాట్లాడుతూ వ్యాపారంలో ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, నైపుణ్యాభివృద్ధి (స్కిల్స్) అత్యంత కీలకమని పేర్కొంటూ, సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో ముందుకు సాగితే వ్యాపార రంగంలో స్థిరమైన విజయం సాధించవచ్చని గ్రూప్ సభ్యులకు సూచనలు చేశారు.ఈ సమావేశం వ్యాపారవేత్తలకు పరస్పర అనుసంధానం, అనుభవాల పంచకానికి వేదికగా నిలిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# సమ్మోహనంగా 'స్వరఝరి' 107వ సినీసంగీత విభావరి!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃస్వరఝరి భువన భాస్కర సంగీత సాహిత్య సేవాసమితి ఆధ్వర్యంలో 107వ సినీసంగీత విభావరి నిర్వహించారు.మోహనకృష్ణ, బాలకామేశ్వరరావు, డా.ప్రభాకర్‌శర్మ, జయరెడ్డి, ఇందునైన-గాయనీ గాయకులకు సత్కారం జరిగింది. కే.అంజనీకుమారి, రాధారాణి, జూనియర్ బాలు, అగ్నివర్ణ, నాగశివరాం,వినయ్‌కుమార్, అమృతవల్లి,మంజుల,సీహెచ్ శ్రీదేవి,విజయశ్రీ, అద్దంకి, రాధాసామంచి,స్వర్ణలత,వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసారు.సలలిత రాగ సుధారస సారం -పాటను మోహనకృష్ణ, భువన రాధా సమ్మోహనంగా ఆలపించారు. సంస్థ అధ్యక్షులు కేవీ కుటుంబరావు, భువనరాధాలు ఈ మేరకు ఓ పత్రికా ప్రకటనలో ఏలైట్స్ ఆడిటోరియంలో జరిగిన ఈ వివరాలను తెలిపారు.

